


https://www.sreechakranews.com

# శ్రీచక్ర



సంపుటి 7 | సంచిక 256 | కర్నూలు | బుధవారం, 31 జనవరి 2024

SREECHAKRA TELUGU DAILY

పేజీలు 08 | వెల రూ. 5.00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad


# పెట్టుబడులే లక్ష్యంగా పలు ప్రాజెక్టులకు ఆమోదం

## స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు సమీక్షలో సీఎం

**అమరావతి, జనవరి30(శ్రీచక్ర) :**

రాష్ట్రంలో విస్తారంగా పెట్టుబడులే లక్ష్యంగా పలు ప్రాజెక్టులకు స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు తెలిపింది. మంగళవారం సాయంత్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన భేటీలో ఈ నిర్ణయం తీసుకుంది. ఎస్ఐపీబీ (స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు) సమావేశంలో పలు ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. తద్వారా ఇంధన రంగంలో రూ.22,302 కోట్ల పెట్టుబడులు.. ప్రత్యక్షంగా 5,300 మందికి ఉద్యోగాలు దక్కన్నాయి. ఇక.. దాదాపు రూ. 12,065 కోట్ల పెట్టుబడితో 3350 మెగావాట్ల సోలార్ ప్రాజెక్ట్‌లను ఏర్పాటు చేయనుంది జేఎస్‌డబ్ల్యూ నియో ఎనర్జీ లిమిటెడ్. ఇందులో భాగంగా.. వైయస్సార్ జిల్లా చక్రాయపేట వద్ద 400 మెగావాట్లు, సత్యసాయి జిల్లా ముదిగుబ్బవద్ద 1050 మెగావాట్లు, అనంతపురం జిల్లా కనగానపల్లె, రాప్తాడుల్లో 1050 మెగావాట్లు, అనంతపురం జిల్లాలో డి.హీరేహాళ్, బొమ్మనహాళ్ 850 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల ఏర్పాటు చేయనుంది. ఈ ప్లాంట్ల ఏర్పాటు ద్వారా 3,300 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు దక్కుతాయి.నంద్యాల జిల్లా అవుకు మండలం కునుకుంట్ల, కర్నూలు జిల్లా ప్యాపిలిమండలం జలదుర్గం వద్ద రెండు విండ్‌పవర్ ప్రాజెక్టులను ఏర్పాటు చేయనున్న జేఎస్‌డబ్ల్యూ నియో ఎనర్జీ లిమిటెడ్. సుమారు 171.60 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్టులు ఏర్పాటుతో రూ.1287 కోట్ల పెట్టుబడి పెడుతూ.. ప్రత్యక్షంగా 200 మందికి ఉద్యోగాల కల్పన చేపట్టనుంది.శ్రీ సత్యసాయి జిల్లా తలుపుల మండలం పులిగుండ్లపల్లెలో 1000 మెగావాట్ల సోలార్ ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేయనున్న



ఆగ్వాగ్రీన్ ఇంజినీరింగ్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్. ఔ.4వేల కోట్లు ఖర్చు చేయనున్న కంపెనీ. ప్రత్యక్షంగా 1000 మంది?కి ఉద్యోగావకాశాలు రానున్నాయి. ఇక కర్నూలు జిల్లా ఆస్పరి వద్ద 200 మెగావాట్ల విండ్‌పవర్ ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేయనున్న ఎక్రోన్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్. రూ.1350 కోట్లు ఖర్చుతో ఈ ప్రాజెక్టు ద్వారా 200 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు లభించనున్నాయి. అనంతపురం ఉమ్మడి జిల్లాలో 600 మెగావాట్ల విండ్‌పవర్ ప్రాజెక్ట్‌లను ఏర్పాటు చేయనుంది రెన్యూ విక్రం శక్తి ప్రైవేట్ లిమిటెడ్. ఇందుకోసం రూ.3,600 కోట్ల పెట్టుబడి పెట్టనుండగా.. 600 మంది ఉద్యోగాలు దక్కున్నాయి.

# ప్రత్యేక హోదాపై కాంగ్రెస్ పోరు

- **ఢిల్లీలో ధర్నా యోచనలో పీసీసీ చీఫ్ షర్మిల**

**అమరావతి,జనవరి30(శ్రీచక్ర) :**



ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు దగ్గర పడుతున్న టైంలో ఇప్పుడు మరోసారి ప్రత్యేక హోదా తెరపైకి వచ్చింది. అధికార ప్రతిపక్షాలు దీన్ని పెద్దగా పెట్టించుకోక పోయినా కాంగ్రెస్ దీన్ని హైలెట్ చేస్తోంది. పదేళ్లుగా ప్రత్యేక హోదా అంశాన్ని బీజేపీతో కుమ్మక్కై అన్ని పార్టీలు పక్కన పెట్టేశాయని పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కచ్చితంగా ప్రత్యేక హోదాను ఇస్తామని అంటున్నారు. ప్రత్యేక హోదాను ప్రజల్లోకి మరోసారి తీసుకెళ్లేందుకు షర్మిల బహిరంగ సభల్లో చెప్పడమే కాకుండా ఇప్పుడు ఏకంగా ఢిల్లీ వేదికగా పోరాటాలు చేయనున్నారు. ఫిబ్రవరి 2న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేయనున్నారు. పదేళ్ల క్రితం ప్రత్యేక హోదా పదేళ్లు ఇస్తామని చెప్పిన బీజేపీ మాట తప్పిందని ఇది నమ్మక ద్రోహం అని నిరసన చేపట్టనున్నారు. దీనికి కాంగ్రెస్ అధినాయకత్వం నుంచి సీనియర్ లీడర్లు రానున్నారు. ప్రస్తుతం న్యాయ్ యాత్ర చేస్తున్న రాహుల్ గాంధీ కూడా ఈ ధర్నాలో పాల్గొంటారని చెబుతున్నారు.

# జాతిపితకు జగన్ ఘన నివాళి



**అమరావతి,జనవరి30(శ్రీచక్ర) :**

జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా సీఎం క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి సీఎం వైఎస్ జగన్‌నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమలు, ఐటీ శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్, వైఎస్ఆర్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి. విజయసాయి రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవీ. సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు నవ్యాంధ్ర ప్రదేశ్ ద్రోహి

- **ఏపీకి ప్రత్యేక హోదా రాకుండా చేసిన ఘనుడు**
- **రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ నిప్పులు**


**రాజమండ్రి,జనవరి30(శ్రీచక్ర) :**

ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు నవ్యాంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ద్రోహి అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ చీఫ్ విప్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ నిప్పులు చెరిగారు. మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఏపీకి ప్రత్యేక హోదా రాకుండా చేసింది టీడీపీ చంద్రబాబు అని అన్నారు. పోలవరం ప్రాజెక్టును సర్వ నాశనం చేసింది చంద్రబాబు అని ఆరోపించారు. ఈ విషయంలో టీడీపీ నేతలు, ఇంజనీరింగ్ అధికారులు ఎంతమందిని తీసుకొచ్చినా నేను ఒక్కడినే చర్చకు వస్తా.. చంద్రబాబుకు ఆ దమ్మూ ధైర్యం ఉందా అని సూటిగా ఎంపీ భరత్ ప్రశ్నించారు. నలభై సంవత్సరాల రాజకీయ అనుభం, 14 సంవత్సరాలు సీఎం చేశానని గొప్పలు చెప్పుకోవడం తప్పిస్తే, రాష్ట్రంలో ఏ ఒక్క నియోజకవర్గాన్నైనా తాను రాజమండ్రిని అభివృద్ధి చేసినట్టు, కనీసం నాలుగో వంతైనా చేశావా అని చంద్రబాబును ఉద్దేశించి ప్రశ్నించారు. పుష్కరాలకు రూ.2 వేల కోట్లు శాంక్షన్ చేశావని చెప్పుకోవడం తప్పిస్తే.. ఆ నిధులతో రాజమండ్రిలో ఏమి చేశావో చెప్పగలవా.. చూపగలవా అని ప్రశ్నించారు. పందికొక్కుల్లా బొక్కేసి నీతిపరుల్లా ఫోజులా అని వ్యాఖ్యానించారు. 'నేను ఎంపీగా ఈ నాలుగున్నర ఏళ్ళలో కేవలం రూ.400 కోట్లతో రాజమండ్రి రూపు రేఖలు మార్చా. ఎప్పుడొచ్చామన్నది కాదు.. ఎంత అభివృద్ధి ఎవరి కాలంలో జరిగిందనేది ప్రధానం. పార్లమెంటులో నేను మాట్లాడినట్టుగా నీ పార్టీ ఎంపీలు గత పది సంవత్సరాల రికార్డు పరిశీలించి చెప్పు. రాష్ట్ర, జాతీయ సమస్యలపై లోక్‌సభలో ఎక్కువగా మాట్లాడింది నేనే. నీకేమైనా దమ్మూ ధైర్యం ఉంటే రాజమండ్రిలో ఎమ్మెల్యేగా నాపై పోటీ చేయి. నవ్వు కాకపోతే నీ కొడుకు పప్పు సుద్ద లోకేష్ నైనా ఇక్కడికి పంపి నన్ను ఓడించు' అని భరత్ సవాల్ విసిరారు. ఆవ భూములలో రూ.150 కోట్లు కొట్టేశానని, వర్కులో 15 శాతం తీసుకుంటానని అభాండాలు వేశావు. ఒక్క దాంట్లో అయినా నిరూపించగలవా అని చంద్రబాబును ఉద్దేశించి ఎంపీ భరత్ సూటిగా ప్రశ్నించారు. ఏ ఒక్కటి నిరూపించినా రాజకీయాలు వదిలేస్తా అన్నారు. రాజమండ్రి నగరం జేఎన్ రోడ్డులోగల పార్కును మహా నాయకుడు ఏకేసీ పేరు పెడితే..దానిని ఎన్టీఆర్ పార్కుగా 2015లో తీర్మానం చేసేసి ఎలా మారుస్తారని ప్రశ్నించారు. మేము తీర్మానిస్తున్నాం..ఈ పార్కుకు గతంలో ఏదైతే పేరు ఉందో, 'ఏకేసీ పార్కు'గా అలానే ఉండాలని. ఈ విషయమై కలెక్టర్, కమిషనర్ కు పంపిస్తానని అన్నారు. రాజమండ్రి నగరంలో టీడీపీ చోటా మోటా నాయకులు ప్లెక్సీలు పెట్టుకుని ఆనందిస్తున్నారని ఎంపీ భరత్ ఎద్దేవా చేశారు. ఆర్ట్స్ కళాశాలలో అ÷-లథెటిక్ ట్రాక్ ను సుమారు రూ.30 లక్షలతో కామాక్షి



ఇండస్ట్రీస్ మురళి, ఆర్ఎంసీ నిర్మిస్తే..అక్కడ ప్లెక్సీలు టీడీపీ వాళ్ళు పెట్టుకోవడానికి సిగ్గులేదా అని ప్రశ్నించారు. అలాగే టెన్నిస్ కోర్టుకు గతంలో శాప్ రూ.25 లక్షలు శాంక్షన్ చేసిందట. కానీ పనులు గాలికొదిలేశారు. కాంట్రాక్టరే వదిలేశాడు. నేను ఎంపీ అయిన తరువాత పోలీసు డిపార్టుమెంట్ సహకారంతో అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తి చేశానని చెప్పారు. అక్కడ టీడీపీ ప్లెక్సీలు. మచ్చుకు చేసిందేమీ లేదు కానీ..ప్లెక్సీలకు కొదవలేదన్నారు. ఒకే కుటుంబంలో మేయర్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే చేసినా చెప్పుకునేందుకు ఒక్క అభివృద్ధి పని చేయలేదన్నారు. నేను చేసింది ఏమిటో ఈ నగర ప్రజలు చెబుతారని అన్నారు. రాజకీయాలను అడ్డుపెట్టుకుని వడ్డీ వ్యాపారాలు, చిట్ల వ్యాపారాలతో ప్రజలను బెదిరించే వారికి ఎందుకు ఓట్లు వేయాలని ఎంపీ భరత్ ప్రశ్నించారు. ఈ సమావేశంలో డాక్టర్ గూడూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే సీట్ల సర్దుబాటు



- **ఉమ్మడి ప్రచారంపైనా నేతల దృష్టి**
- **జనసేన, టిడిపిల మధ్య కొలిక్కిరానున్న సర్దుబాటు**

**అమరావతి,జనవరి30(శ్రీచక్ర) :**

జనసేన, టిడిపిల మధ్య సీట్ల సర్దుబాటు త్వరలోనే సర్దుబాటు కానుందని తెలుస్తోంది. అలాగే రెండు పార్టీల అధినేతలు ఉమ్మడి ప్రచారానికి సిద్ధమవుతున్నట్లుగా తెలుస్తోంది. వచ్చే నెల 4 నుంచి మిగిలిపోయిన పార్లమెంట్ నియోజకవర్గాల్లో రా కదలిరా సభలు పెట్టనున్నారు. ఫిబ్రవరి 4న అనకాపల్లి నుంచి పవన్ కల్యాణ్ పర్యటనలు ప్రారంభించే అవకాశం ఉంది. ఉమ్మడిగా రాష్ట్రస్థాయి సభల్ని నిర్వహించాలని పవన్, చంద్రబాబు భావిస్తున్నారు. వీటిపైన ఫిబ్రవరి మొదటి వారంలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఏపీలో టీడీపీ, జనసేన మధ్య సీట్ల సర్దుబాటు త్వరలో చివరిదశకు చేరుకునే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే రెండు పార్టీల మధ్య పలుమార్లు చర్చలు జరిగాయి. చంద్రబాబు, పవన్ కూడా రెండుసార్లు సమావేశం అయ్యారు. ఎవరు ఎన్ని సీట్లలో పోటీ చేయాలి.. ఏయే సీట్లలో పోటీ చేయాలన్న అంశంపై ఇప్పటికే ప్రాథమికంగా వారు ఓ అవగాహనకు వచ్చినట్లగా తెలుస్తోంది. ఫిబ్రవరిలోనే ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉన్నందున మొదటి వారంలో సీట్ల సర్దుబాటు ప్రకటన చేస్తే.. తర్వాత అసంతృప్తుల్ని బుజ్జగించవచ్చని అనుకుంటున్నారు. ఎన్నికల సమయానికి కూటమి స్మూత్ గా పోలింగ్ కు వెళ్లేలా ఏర్పాట్లు చేసుకోవాలని అనుకుంటున్నారు. పవన్ కల్యాణ్ ఇటీవల రెండు సీట్లు తమ పార్టీ తరపునపోటీ చేస్తున్నామని ప్రకటించారు. అందులో ఒకటి రాజోలు, రెండోది రాజా నగరం. అంతకు ముందు చంద్రబాబునాయుడు ప్రచార సభల్లో మండపేట, అరకులనుంచి అభ్యర్థుల్ని ప్రకటించారు. ఇది జనసేన పార్టీలో భిన్నాభిప్రాయాలకు కారణం అయింది. పొత్తులో ఉండి ఇలా ఏకపక్షంగా సీట్లు కేటాయించుకుని అభ్యర్థుల్ని ప్రకటించుకోవడం ఏమిటని పార్టీ క్యాడర్ అసంతృప్తి వ్యక్తం చేయడంతో పవన్ సర్ది చెప్పారు. తాను కూడా రెండు సీట్లకు అభ్యర్థుల్ని ప్రకటించారు. తర్వాత నాగేంద్ర బాబు చర్య, ప్రతి చర్య అంటూ పోస్టింగ్ పెట్టడం కూడా వివాదాస్పదమయింది. చివరికి అవి పెరగకుండా చూసుకోవా లని రెండు పార్టీల నేతలు ఓ అభిప్రాయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది. నిజానికి టీడీపీ, జనసేన ఎవరెవరు ఎన్ని స్థానాల్లో పోటీ చేయాలన్న అంశంపై ఇప్పటికే ఓ అవగాహనకు వచ్చాయని.. అంతర్గతంగా ఏ ఏ సీట్లు అన్నది కూడా ఖరారు చేసుకున్నారని అంటున్నారు. అభ్యర్థుల అంశంపైనా ఓ అంచనాకు వచ్చారని చెబుతున్నారు. అయితే బీజేపీతో జనసేన పార్టీ చర్చలు జరుపుతోంది. తాము, జనసేన పార్టీ పొత్తులో ఉన్నామని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఇలాంటి సమయంలో అధికారికంగా పొత్తుల ప్రకటన చేయడంలో ఆలస్యం అవుతుంది. పవన్ కల్యాణ్ ఢిల్లీ వెళ్లే అవకాశం ఉందని.. ప్రచారం జరుగుతోంది. వెళ్లినా వెల్లకపోయినా.. ఫిబ్రవరి మొదటి వారంలో పొత్తుల ప్రకటన, సీట్ల సర్దుబాటు అంశాలపై రెండు పార్టీలు ఓ ప్రకటనచేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. చంద్రబాబు, పవన్ మరోసారి సీట్ల అంశంపై చర్చించేందుకు భేటీ కానున్నారు.

# కోవిడ్‌లో ప్రాణాలకు తెగించిన వైద్యులు

- కోవిడ్ అమరుల దినోత్సవం సందర్భంగా ర్యాలీ

విజయనగరం, జనవరి30(శ్రీచక్ర) :

కోవిడ్ సమయంలో వైద్యులు ప్రాణాలకు తెగించి వైద్యం అందించారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.బాస్కరరావు కొనియాడారు. జాతీయ కోవిడ్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా మంగళవారం విజయనగరం డిఎంహెచ్ ఓ, ఐఎంఎ అండ్ ఎపిఎన్ఎ, విజయనగరం బ్రాంచ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ముందుగా కోవిడ్ సమయంలో ప్రాణాలు కోల్పోయిన వైద్యులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైద్యులు మాట్లాడుతూ ?. గుర్తు తెలియని రోగంతో వైద్యులు యుద్ధం చేసి ప్రజల ప్రాణాలను కాపాడగలిగారన్నారు. అలాంటి వైద్యుల ప్రాణ త్యాగాలకు గుర్తుగా ఈరోజు నిర్వహించుకోవడం ఎంతైనా అవసరం అన్నారు. వైద్యకళాకాల ప్రిన్సిపల్ పద్మాలీల మాట్లాడుతూ ? కోవిడ్ 19 సమయంలో మరణాన్ని కలిగించే వ్యాధి అయినప్పటికీ వైద్యులు ధైర్యం గా ముందుకు వచ్చి వైద్యం అందించడమనేది గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఐ ఎం ఎ ప్రెసిడెంట్ జె.సి.నాయుడు, విజయనగరం ఐ ఎం ఎ ప్రెసిడెంట్ డా.అశోక్ , విజయనగరం ఐఎంఎ సెక్రటరీ డా.ఎల్.శ్రీనువాసరావు, ఐఎంఎ మాజీ అధ్యక్షులు, పిపిడబ్ల్యూఎస్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్, విజయనగరం ఎంపిఎన్ఎ ప్రెసిడెంట్ డా.బిగిరిధర్, విజయనగరం ఎపిఎన్ఎ సెక్రెటరీ డా.బి.చంద్రదేవ్ వర్మ , వివిధ నర్సింగ్ స్కూల్ విద్యార్థులు, ఆశావర్కర్లు, వైద్యులు, జిల్లా, పట్టణ వైద్యులు పాల్గొన్నారు.



# శివబాలకృష్ణపై కఠిన చర్యలకు రంగం సిద్ధం

- సర్వీస్ నుంచి తొలగించేందుకు ప్రభుత్వ యోచన
- అక్రమాల వెనక ఉన్న పెద్ద తలకాయల పైనా ఆరా ?

హైదరాబాద్,జనవరి30(శ్రీచక్ర) :

భారీగా అక్రమాలకు పాల్పడిన హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. ఆయన్ని సర్వీస్ నుంచి తొలగించే అంశాన్ని పరిశీలిస్తున్నారని సమాచారం. దీనికి సంబంధించిన న్యాయ పరమైన సలహాలు తీసుకుంటున్నట్టు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అలాగే ఆయన అవినీతి వెనక ఎవరెవరు ఉన్నారన్న దానిపైనా విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది. పెద్ద తలకాయలు ఆదేశాలు లేనిదే ఇంతటి అవినీతికి పాల్పడరన్న బలమైన అనుమానాలు వస్తున్నాయి. ఇప్పుడు ఈకేసు ఒక్క శివబాలకృష్ణతో పోవడం లేదు. ఆయన దగ్గర పని చేసే అధికారుల మెడకి కూడా చుట్టుకుంటోంది. ఆయనతో పని చేసే అధికారులను కూడా ఏసీబీ అధికారులు విచారించనున్నారు. దీనిపై ఫోకస్ పెట్టినట్టు తెలుస్తోంది. మొదటి నుంచి ఆయనతో కలిసి పని చేసే ఉద్యోగులందరికీ నోటీసులు ఇచ్చారు. వారిని విచారించి ఇంకా పూర్తి వివరాలు రాబట్టనున్నారు. ఇప్పటికే శివ బాలకృష్ణకు సంబంధించిన నివాసాల్లో సోదాలు చేశారు. ఆయన బినామి ఆస్తులు కూడా గుర్తించారు. ఇప్పుడు ఆయనతో పని చేసే ఉద్యోగులను విచారిస్తే ఇంకా ఎన్ని సంచలనాలు బయటకు వస్తాయో అన్న ఆసక్తి నెలకొంది. ఆయన బ్యాంకు ఖాతాలు, లాకర్లు అన్నింటినీ సీజ్ చేశారు. ఆయన్ని కస్టడీలోకి తీసుకొని విచారించాలని ఏసీబీ అధికారులు భావిస్తున్నారు. శివబాలకృష్ణ కస్టడీ పిటిషన్ విచారణకు రానుంది. దీనిపై కోర్టు ఎలాంటి ఆదేశాలు ఇస్తుందో కాసేపట్లో తేలిపోనుంది. ఆయన్ని పది రోజుల కస్టడీకి ఇచ్చినట్లైతే.... ఆయన చేపట్టే లావాదేవీలు, బీనామీల వివరాలపై ప్రశ్నలు అడిగే ఛాన్స్ ఉంది. ఈ దందాలో ఇంకా ఎవరైనా ఉన్నారా అన్న కోణంలో కూడా విచారణ సాగనుంది. ఆయన చెప్పే సమాధానాల బట్టి మరి కొందర్ని కూడా అదుపులోకి తీసుకొని ప్రశ్నించే ఛాన్స్ ఉందంటున్నారు అధికారులు. మరోవైపు శివబాలకృష్ణ కారణంగా ఇబ్బంది పడ్డ వారంతా అధికారుల చుట్టూ తిరుగు తున్నారు. లే అవుట్‌లు వేసుకునేందుకు అనుమతుల కోసం డబ్బులు తీసుకొని పని చేయాలని వారంతా ఇప్పుడు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఈ మధ్యే శివ బాలకృష్ణ నివాసాలు, ఆఫీస్‌లపై ఏసీబీ అధికారులు దాడులు చేశారు. ఐదు వందల కోట్లకుపైగా అక్రమాస్తులు గుర్తించారు. ఆయనపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. తర్వాత ఆయన్ని కోర్టుకు రిమాండ్ విధించింది.

# జార్ఖండ్‌లో మారుతున్న సమీకరణాలు

- సిఎం హేమంత్ సోరేన్‌ను ప్రశ్నించేందుకు ఇడి యత్నాలు
- భార్య కల్పనా సోరేన్ తదుపరి సిఎం అంటూ బిజెపి నేత వ్యాఖ్యలు

రాంచీ,జనవరి30(శ్రీచక్ర) :

జార్ఖండ్ రాజకీయాలు రసవత్తరంగా మారాయి. భూకుంభ కోణం ఆరోపణలకు సంబంధించి మనీల్యాండరింగ్ కోణంలో సీఎం హేమంత్ సోరెన్‌ను ప్రశ్నించేందుకు ఈడీ ప్రయత్నిస్తుం డడం, ఆయన సమాధానం ఇవ్వకుండా తప్పించుకుంటున్న నేపథ్యంలో కీలక పరిణామాలు చోటుచేసు కుంటున్నాయి. హేమంత్‌ను ఈడీ అరెస్ట్ చేయవచ్చంటూ ఊహాగానాలు వెలువడుతున్న వేళ సోరెన్ భార్య కల్పనా సోరెన్‌ని ముఖ్యమంత్రి చేసే యోచనలో ఉన్నారని ప్రచారం మొదలైంది. ఈ మేరకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారంటూ బీజేపీ ఎంపీ, జార్ఖండ్ నేత నిషికాంత్ దూబే కూడా సంచలన వ్యాఖ్యలు చేశారు.ఇందుకోసమే సోరెన్ సొంత పార్టీ జేఎంఎం, కాంగ్రెస్, మిత్రపక్ష ఎమ్మెల్యేలను లగేజీలు, బ్యాగులు సర్దుకొని రాంచీకి రావాలని సోరెన్ పిలిచారని ఆరోపించారు. తన వద్ద ఉన్న సమాచారం ప్రకారం కల్పనా సోరెన్‌ని ముఖ్యమంత్రి చేయాలనే ప్రతిపాదన ఉందని 'ఎక్స్' వేదికగా ఆయన పేర్కొన్నారు. జేఎంఎం, కాంగ్రెస్, ఆర్జేడీలతో కూడిన అధికార కూటమి ఎమ్మెల్యేలంతా రాంచీ చేరుకోవాలని ఆదేశాలు వెళ్లడంతో ఈ ఊహాగానాలు తెరపైకి వచ్చాయి. భూకుంభ కోణం కేసులో సీఎం హేమంత్ సోరెన్‌ను అరెస్ట్ చేయడం ఖాయమని భావిస్తున్న నేపథ్యంలో ఈ పరిణామాలు ఉత్కంఠ రేపుతున్నాయి. దీంతో జార్ఖండ్ రాజకీయాల్లో తదుపరి ఎలాంటి పరిణామాలు చోటుచేసుకోబోతున్నాయనేది ఆసక్తికరంగా మారింది. ఆదివారం ఢిల్లీలో అకస్మాత్తుగా ప్రత్యక్షమైన జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ ఆ తర్వాత జాడ లేకుండాపోయారు. మనీల్యాండరింగ్ కేసులో ప్రశ్నించేందుకు ఈడీ అధికారులు సోరెన్ నివాసానికి వెళ్లగా ఆయన కనిపించకుండా పోయారు. ఆయన నివాసంలో లభించిన రూ.36 లక్షల నగదు, సోరెన్‌కు చెందిన బీఎండబ్ల్యూ కారును ఈడీ అధికారులు సీజ్ చేశారు. ఢిల్లీలోని నివాసాలు, జార్ఖండ్ భవన్‌లో కూడా సోరెన్ ఆచూకీని గుర్తించలేదు. దాదాపు 24 గంటలపాటు సోరెన్ ఆచూకీని ఈడీ అధికారులు పసిగట్టలేకపోయారు. ఢిల్లీలో విమానం ఎక్కాల్సి ఉన్నప్పటికీ ఆయన ఆచూకీని ఈడీ అధికారులు గుర్తించలేదు. దీంతో సోరెన్ పరారయ్యారంటూ బీజేపీ ఎద్దేవా చేసింది. సీఎం పరారీలో ఉన్నారంటూ రాష్ట్ర బీజేపీ చీఫ్ బాబూలాల్ మరాండీ ఒక ప్రకటన కూడా విడుదల చేశారు. సోరెన్‌కు సంబంధించి కచ్చితమైన సమాచారాన్ని అందిస్తే రూ.11,000 నగదు బహుమతి అందిస్తామని 'ఎక్స్' వేదికగా పోస్ట్ పెట్టారు. తాము ముఖ్యమంత్రితో టచ్‌లో ఉన్నామని జేఎంఎం పార్టీ నేతలు చెబుతూ వచ్చారు. మరోవైపు ఈ వ్యవహారంపై రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ఆసక్తికరంగా స్పందించారు. రాష్ట్రంలో పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నానని, తన బాధ్యతను నిర్వర్తిస్తున్నానని, సరైన సమయం వచ్చినప్పుడు స్పందిస్తానని ఆయన అన్నారు. చట్టానికి ఎవరూ అతీతులు కాదని వ్యాఖ్యానించారు. అయితే రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను విధించే దిశగా బీజేపీ కుట్రలు చేస్తోందని జేఎంఎం మిత్రపక్షమైన కాంగ్రెస్ ఆరోపించింది. ఈ ఆసక్తికర పరిణామాల మధ్య చివరిసారిగా ఆదివారం రాత్రి ఢిల్లీలో కనిపించిన హేమంత్ సోరెన్ మంగళవారం రాంచీలోని తన నివాసంలో ప్రత్యక్షమయ్యారు. ఎమ్మెల్యేల సమావేశానికి తన ఇంటి నుంచే బయలుదేరి వెళ్లారు. దీంతో జార్ఖండ్ రాజకీయాలు రసవత్తరంగా మారాయి. కాగా జార్ఖండ్‌లో భూకుంభకోణంలో ఆరోపణలపై హేమంత్ సోరెన్‌ను ప్రశ్నించేందుకు ఈడీ ప్రయత్నిస్తోంది. ఈ కేసులో ఇప్పటివరకు 14 మందిని ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు.

# భీమిలి సిద్ధం సభ కనీవినీ ఎరుగని విజయం

- పార్టీ క్యాడర్‌లో నూతనోత్తేజం
- ప్రభుత్వం చేపట్టిన పనులే సిఎం జగన్ చెప్పారు
- గత బాబు వైఫల్యాలను కూడా ప్రస్తావించారు
- మీడియా సమావేశంలో మంత్రి అంబటి రాంబాబు

అమరావతి, జనవరి30(శ్రీచక్ర) :

భీమిలిలో వైఎస్సార్‌సీపీ నిర్వహించిన 'సిద్ధం' సభ కనీవినీ ఎరుగని రీతిలో విజయం సాధించిందని మంత్రి అంబటి రాంబాబు అన్నారు. తొలిసభ విజయం పార్టీ క్యాడర్‌కు మరింత నూతనోత్తేజం ఇచ్చిందని అన్నారు. అంబటి రాంబాబు మంగళవారం తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. నాలుగున్నరేళ్లుగా అందించిన సంక్షేమ పాలనను సీఎం జగన్ తెలియజేశారని అన్నారు. గత చంద్రబాబు ప్రభుత్వంలోని వైఫల్యాలను కూడా సీఎం జగన్ వివరించారని తెలిపారు. సీఎం జగన్ వేసిన ప్రశ్నలకు చంద్రబాబు సమాధానం చెప్పలేకపోతున్నారని అన్నారు. చంద్రబాబు కూడా సభలు నిర్వహిస్తున్నా ప్రజాస్పందన లేదని అంబటి ఎద్దేవా చేశారు. తాను ఇది చేశానని చెప్పుకునే స్థితిలో కూడా చంద్రబాబు లేరని అన్నారు. చంద్రబాబు పరిపాలన అంతా తన వర్గం కోసమే జరిగిందని ప్రజలకు కూడా తెలుసని అన్నారు. ప్రజలను మభ్యపెట్టాలని చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చేసిన మేలును సీఎం జగన్ స్పష్టంగా చెప్పారని అన్నారు. చంద్రబాబుకు ఏం విజన్ ఉందో చెప్పగలరా? అని ప్రశ్నించారు. స్కిల్ స్కామ్ కేసులో పట్టుబడి చంద్రబాబు 53 రోజులు జైలులో ఉన్నారని తెలిపారు. తాను తప్పు చేయలేదని మాత్రం చెప్పలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. ఆరోగ్యం బాగాలేదన్న కారణంతోనే బెయిల్ తెచ్చుకున్నారని మండిపడ్డారు. అందితే జుట్టు.. లేకుంటే కాళ్ల ఇదే చంద్రబాబు విజన్ అని దుయ్యబట్టారు. మేనిఫెస్టోతో మళ్లీ మోసం చేసేందుకు చంద్రబాబు బయలుదేరారని ధ్వజమెత్తారు. సాధ్యం కాని హామీలు కూడా నెరవేరుస్తామని చంద్రబాబు చెబుతారని మండిపడ్డారు. చంద్రబాబు శరీరంలో అణువణువూ విషమే ఉందన్నారు. చంద్రబాబకు ఇవే చివరి ఎన్నికలని తెలిపారు. మేనిఫెస్టోను తొలగించడమే చంద్రబాబు విజన్ అని మండపడ్డారు. ఎన్నికలు అయ్యాక వీరంతా హైదరాబాద్‌కు వెళ్లిపోతారని అంబటి అన్నారు. ఏపీలో ఇల్లు కూడా లేని వారందరూ హడావుడి చేస్తున్నారని మండిపడ్డారు. పవన్ కల్యాణ్ సిద్ధం అంటున్నారు... దేనికి సిద్ధం? అని సూటిగా ప్రశ్నించారు. చంద్రబాబు పల్లకి మోసేందుకు సిద్ధమా? అని ఎద్దేవా చేశారు. మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేసిన నాయకుడు చంద్రబాబు అని మండిపడ్డారు. పేదలకు సంక్షేమ పాలన అందించడమే సీఎం జగన్ విజన్ అని అంబటి తెలిపారు. కౌరవ సైన్యాన్ని జయించేందుకు సీఎం జగన్ సిద్ధంగా ఉన్నారని అన్నారు. అభిమన్యుడిలా పద్మ వ్యూహాన్ని ఛేదించి వైఎస్ జగన్ మళ్లీ సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. తాము ఇచ్చిన సంక్షేమ పథకాలే వైఎస్ జగన్‌కు తిరుగులేని విజయాన్ని అందిస్తాయని తెలిపారు.

# కొల్లు రవీంద్ర దిగజారుడు మనిషి

- ఎమ్మెల్యే పేర్ని నాని ఆగ్రహం

విజయవాడ, జనవరి30(శ్రీచక్ర) :

రాజకీయాల్లో టీడీపీ నేత కొల్లురవీంద్ర వంటి దిగజారుడు మనిషిని ఇంకొకరిని చూడలేదని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే పేర్ని నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై బురదజల్లి ఎన్నికల్లో పబ్బం గడుపుకోవాలని కొల్లు రవీంద్ర చూస్తున్నారని, ఇది ఆయన దిగజారుడు తననానికి నిదర్శనమని నాని మండిపడ్డారు. 'గుమ్మటాల చెరువులో డబ్బులు తీసుకుని ఇళ్లు అమ్మిందెవరని ప్రశ్నించారు. పేదల దగ్గర వేల రూపాయలు వసూలు చేసిందెవరు?. సంపత్ అనే మున్సిపల్ కమిషనర్‌ను బూతులు తిట్టి అవమానించి పంపిందెవరు? మీరు కాదా? అని కొల్లు రవీంద్రను పేర్ని నాని ప్రశ్నించారు. పేర్ని నాని ఎప్పుడూ తప్పుడు పనులు చేయలేదు.. చేయడు కూడా. రాజుపేట కరెంట్ సబ్ స్టేషన్ వెనుక పేదల పాకలు తొలగిస్తుంటే పోరాడిన వ్యక్తిని నేనే. పేదవాళ్లకు అండగా ఉండే వ్యక్తి పేర్నినాని అయితే.. తప్పుడు పనులు చేసే వ్యక్తి కొల్లు రవీంద్ర. ఎవరెన్ని కుయుక్తులు పన్నినా కుమ్మరిగూడెం ప్రజలకు తాను అండగా నిలబడతా అని పేర్ని నాని ప్రకటించారు. చాలా మంది టీడీపీ నేతలు, ప్రత్యర్థులతో తాను రాజకీయాల్లో పోటీ పడి నెగ్గిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు.

# విజయవాడ ఎంపి కేశినేని నాని

విజయవాడ, జనవరి30(శ్రీచక్ర) :

ధనికులు పిల్లలతో చదువులో పోటీ పడేలా నాడు నేడు ద్వారా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గణనీయమైన అభివృద్ధి చేశారని కితాబిచ్చారు విజయవాడ ఎంపీ కేశినేని నాని. మంగళవారం విజయవాడ పార్లమెంటరీ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త హోదాలో తనపై విమర్శలు చేస్తున్న టీడీపీ నేతలకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. చంద్రబాబు తన దగ్గర కొన్ని ఊర కుక్కల్ని పెట్టుకున్నారు. పార్టీ నుంచి వెళ్లేవాళ్లను విమర్శించడమే వాళ్ల పని. ఎవరిని ఎక్కువగా తిడితే వాళ్లకు పదవులు ఇస్తారు. అలాంటి వాళ్లే నన్ను చెప్పుతో కొడతా అన్నారు. ఆ మాటలు ప్రజలందరికీ తెలుసు. ఇలాంటివాళ్లు సమాజానికి మంచి చేస్తున్నారా? లేదా? అనేది చంద్రబాబు, నారా లోకేష్‌లనే అడగాలి. అందుకే అలాంటి వాళ్ల మాటల్ని పట్టించుకోను. 'నారా లోకేష్ ఒక పనికి మాలినోడు. నారావారిప్లలెలో వాళ్ల తాతది తప్ప చంద్రబాబుకు సొంతిల్లు లేదు. చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలు. ఓడాక.. తన సొంత రాష్ట్రం తెలంగాణకు వెళ్లేందుకు చంద్రబాబు సిద్ధంగా ఉన్నారు' అని నాని సెటైర్లు వేశారు. చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని 5వేల కోట్లతో ఎలక్షన్ ముందు చంద్రబాబు శంకుస్థాపన చేశారు. అందులో కమిషన్లు బాగా మిగులుతాయని హడావిడిగా చేశారు. ఏ.కొండూరు ప్రాంతంలో కిడ్నీ రోగుల గురించి చంద్రబాబు ఏ రోజు పట్టించుకోలేదు అని ఆరోపించారు ఎంపీ నాని.

# ముస్తాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ

- మంత్రి పొన్నం సమక్షంలో కాంగ్రెస్‌లోకి నేతలు

కరీంనగర్, జనవరి30(శ్రీచక్ర) :

ముస్తాబాద్ లో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అయింది. ముస్తాబాద్ లో జెడ్పీటీసీ, మాజీ జడ్పీటీసీ, మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు సహా సర్పంచ్ లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో వీరంతా కాంగ్రెస్ పార్టీలో చేరగా.. కండువా కప్పి అందర్నీ ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. గతంలో ఈ ప్రాంత మంత్రి నియోజకవర్గానికి వస్తే ముందస్తు అరెస్ట్ ల పేరిట నిర్బంధించారని గుర్తు చేశారు. కానీ తమ ప్రభుత్వం స్వేచ్ఛగా సమస్యలు విన్నవించుకునే అవకాశం కల్పిస్తుందని అన్నారు. కేటీఆర్ ను అడ్డుకున్నారని పెట్టిన కేసులను ప్రభుత్వంతో మాట్లాడి తొలగింప చేస్తామని హామీ ఇచ్చారు. కేటీఆర్ అసమర్థత వల్లనే తొమ్మిదో ప్యాకేజీ పనులు నిలిచి పోయాయని అన్నారు. వాటిని త్వరితగతిన పూర్తి చేస్తామని పొన్నం చెప్పారు. 'నేరుగా ఎమ్మెల్యే అయి, కేసీఆర్ కుమారుడిగా మంత్రి అయినావు. మంత్రి పదవి పోగానే మనసున పడతలేదు. కాంగ్రెస్ పార్టీ తప్ప దేశానికి, రాష్ట్రానికి ప్రజాస్వామ్య బద్ధంగా పాలించే పార్టీ లేదు. గతంలో ప్రజా సమస్యలపై ఇక్కడికి వచ్చాను, ఇప్పుడు మంత్రిగా వచ్చాను. ముఖ్యమంత్రి నుంచి అప్పర్ మానేరు అభివృద్ధి పనుల విషయంపై హామీ తీసుకున్నాం' అని మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు.

# ఏపీ వైద్య ఆరోగ్యశాఖలో టీచింగ్ పోస్టులు

- 424 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

విజయవాడ, జనవరి30(శ్రీచక్ర) :

ఏపీ వైద్య ఆరోగ్యశాఖలో మరో నోటిఫికేషన్ జారీ అయ్యింది. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలోని మెడికల్ కాలేజీలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ల భర్తీకి చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో మొత్తం 424 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి మంగళవారం మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పోస్టులను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్, లేటరల్ ఎంట్రీ ద్వారా భర్తీ చేయన్నుట్లు బోర్డు మెంబర్ సెక్రటరీ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. 'సూపర్ స్పెషాలిటీలో 169, బ్రాడ్ స్పెషాలిటీలో 255 అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేశాం. వీటిలో 169 అసిస్టెంట్ ప్రొఫెసర్ల భర్తీకి ఫిబ్రవరి 6న ఓల్డ్ జీజీహెచ్ , హనుమాన్ పేట , విజయవాడ డీఎంఈ కార్యాలయంలో ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు వాక్ ఇన్ రిక్రూట్మెంట్ జరగనుంద'ని ఆయన తెలిపారు. అలాగే.. బ్రాడ్ స్పెషాలిటీలో 255 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల కోసం ఫిబ్రవరి 1 నుండి 15వరకు ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

# మైనార్టీలకు మీరు చేసిందేమిటి ?

హైదరాబాద్,జనవరి30(శ్రీచక్ర) :

మాజీ మంత్రి కేటీఆర్ మైనార్టీలపై దొంగ ప్రేమ ఒలకబోస్తున్నారని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ దుయ్యబట్టారు. అధికారంలో ఉన్నప్పుడు మైనార్టీలను విస్మరించారని అన్నారు. 12 శాతం రిజర్వేషన్లకు అతీగతి లేదన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. 'మీరు అధికారంలో ఉన్నప్పుడు మైనార్టీలకు ఏం చేశారు? కామారెడ్డికి వచ్చి మీ అయ్య ఎందుకు పోటీ చేసిండు? ఒక్క అమాయకుణ్ణి ఓడగొట్టడానికి ఎన్ని ప్రయత్నాలు చేసింద్రు' అంటూ విరుచుకుపడ్డారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు మైనార్టీలకు చేసిందేమి లేదన్నారు. తనకు కాంగ్రెస్ సర్కార్ సలహాదారులుగా నియమించిందన్నారు. ఎన్నికల్లో నిలబడ్డ మైనార్టీ నేతలు ఓడిపోయారని.. ఏం చేద్దాం మరి అని ప్రశ్నించారు. మైనార్టీలకు కాంగ్రెస్ అవకాశాలు ఇస్తుందన్నారు. ఇప్పటి వరకు వేసిన టీఎస్పీఎస్సీలో కావచ్చు, సుప్రీం కోర్టులో ఏజీగా మైనార్టీకి అవకాశం ఇచ్చిందన్నారు. రానున్న రోజుల్లో కూడా మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇస్తదని స్పష్టం చేశారు. 'ముందు మీ అయ్యతో కామారెడ్డికి వచ్చి

# సర్పంచుల న్యాయబద్ధమైన 16 డిమాండ్‌లు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ కర్నూలులో సర్పంచుల నిరసన దీక్ష





**కర్నూలు, జనవరి 30(శ్రీచక్ర):**

సర్పంచుల న్యాయబద్ధమైన 16 డిమాండ్లు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ కర్నూలులో ధర్నా చౌక్ లో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి కర్నూలు జిల్లా సర్పంచులు రాజకీయాలకు అతీతంగా మంగళవారం నిరసన దీక్ష చేయడం జరిగింది .ఈ సందర్భంగా బిర్రు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థని రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసింద న్నారు. కేంద్ర ప్రభుత్వం 14 ,15 ఆర్థిక సంఘం ద్వారా పంపిన నిధులు 8660 కోట్ల రూపాయలు దొంగిలించి దారి మళ్ళించిందని, న్యాయబద్ధమైన 16 డిమాండ్లతో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నల్ల కండువా నల్ల బ్యాడ్జీలతో సర్పంచులు నిరసన చేసే దౌర్భాగ్యం ఈ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. మా న్యాయబద్ధమైన డిమాండ్ల పరిష్కారం కొరకు గ్రామ గ్రామాన మూడున్నర కోట్ల గ్రామీణ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని వివరించి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొస్తామని అప్పటికి ప్రభుత్వం దిగి రాకపోతే రాబోయే ఎన్నికల్లో సర్పంచుల ఎంపిటిసిల జడ్పిటిసిల సత్తా ఏంటో రుచి చూపిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి భూమా వెంకట వేణుగోపాల్ రెడ్డి, సహకార్యదర్శి రామచంద్రుడు, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు భాగ్యరత్న, కార్యదర్శి దామోదర్ రెడ్డి, సుధాకర్ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెగా సోలార్ పవర్ కార్పొరేషన్ అభివృద్ధి పనుల నిధుల ఖర్చు వివరాలు సమగ్రంగా వెంటనే సమర్పించండి

- మెగా సోలార్ పవర్ కార్పొరేషన్ 14వ లోకల్ ఏరియా డెవలప్మెంట్ కమిటీ కొనసాగింపు సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన



**కర్నూలు, జనవరి 30(శ్రీచక్ర) :**

మెగా సోలార్ పార్క్ ఏరియా గ్రామ పంచాయతీల్లో చేపట్టిన అభివృద్ధి పనుల ఖర్చుల వివరాలు వెంటనే తెలియజేయవలసిందిగా, దానికి సంబంధించిన యుటిలైజేషన్ సర్టిఫికెట్లు సమర్పించవలసిందిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్‌లోని మినీ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ మెగా సోలార్ పార్క్ లోకల్ ఏరియా డెవలప్మెంట్ కమిటీ 14వ సమావేశము యొక్క కొనసాగింపు సమావేశం ను నిర్వహించారు. ఈ సమావేశంలో పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి తో కలిసి మెగా సోలార్ విద్యుత్ సంస్థ చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల పనుల ఖర్చులను సమీక్షించారు. మెగా సోలార్ పవర్ కార్పొరేషన్ ద్వారా నంద్యాల జిల్లాలో జరిగిన అభివృద్ధి పనులకు మరియు కర్నూలు జిల్లా కు సంబంధించిన ఖర్చు వివరాలు తెలియవలసి ఉన్నదని, ఆ వివరాలు పదిహేను రోజుల లోపల వచ్చే అవకాశం ఉన్నందున ఈ 14వ సమావేశాన్ని మరొకసారి పొడిగించుకొని సమావేశం ఏర్పాటు చేసుకుని ఖర్చుల వివరాలు అందే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించినారు.ఆ తరువాత ఇంకా జరగ వలసిన అభివృద్ధి పనుల గురించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రీన్ కో, ఆదాని కంపెనీల వార్షిక టర్నోవర్ ప్రకారం 2017-18 సంవత్సరము నుండి 2023 వరకు సామాజిక బాధ్యతలో భాగంగా చేయవలసిన అభివృద్ధి కార్యక్రమాల పనులు న్యాచురల్ ఫార్మింగ్, స్వచ్ఛభారత్ పనులు, కమ్యూనిటీ హాల్ నిర్మాణాలు, బట్టమేక పక్షుల పరిరక్షణ నిమిత్తం ఫెన్సింగ్, క్రీడా ప్రాంగణాల అభివృద్ధి ,తాగునీటి వసతి, హంద్రీనీవా కాలువ పరిశుభ్రపరచడం తదితర కార్యక్రమాలకు వినియోగించినట్లుగా కలెక్టర్ గారికి నివేదిక సమర్పించినారు. ఈ సమావేశానికి పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు,పంచాయతీరాజ్ ఎస్ఈ సుబ్రహ్మణ్యం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మద్దన్న, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఏపిఎస్ఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ, సోలార్ పవర్ కార్పొరేషన్ ఇంజనీర్ ఆంజనేయులు, నాగరాజు, గ్రీన్కో ఏజీఎం చెంచయ్య, డిప్యూటీ మేనేజర్ శివకుమార్ ,సీనియర్ మేనేజర్ రవికుమార్, కాంట్రాక్టర్లు మేఘనాథ్ రెడ్డి, శివానందరెడ్డి మరియు శకునాల గ్రామం, గని గ్రామం సర్పంచులు సంబంధిత వ్యక్తులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు హైపో ద్రావణం ఉచితంగా పంపిణీ చేస్తున్నాం..: టి.జి భరత్

- ఎన్.ఆర్ పేటలోని వీధుల్లో స్వయంగా పిచికారీ చేసిన టిడిపి నేతలు



**కర్నూలు, జనవరి 30(శ్రీచక్ర):**

కర్నూలు నగరంలో పెరిగిపోయిన దోమలను అరికట్టేందుకు ప్రజలకు ఉచితంగా హైపో ద్రావణం పంపిణీ చేస్తున్నట్లు కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మౌర్య ఇన్‌లో నగర ప్రజల కోసం హైపో ద్రావణం అందుబాటులో ఉంచామన్నారు. గత రెండు రోజులుగా ప్రజలు ఈ ద్రావణాన్ని తీసుకెళుతున్నట్లు తెలిపారు. ఇదిలా ఉంటే నగరంలోని 49వ వార్డుకు చెందిన టిడిపి నేత కౌశిక్ ఆధ్వర్యంలో యూసుఫ్ మసీదు, ఎం.సి నాగప్ప వీధి, రోడ్ నెం.8 రోడ్ నెం.9 ప్రాంతాల్లో మురుగు కాల్వలు, అపరిశుభ్రంగా ఉండే ప్రాంతాల్లో హైపో ద్రావణం పిచికారీ చేశారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఇంటి పరిసరాల్లో సైతం హైపో పిచికారీ చేశారు. తమ పార్టీ ఇంచార్జి టి.జి భరత్ సహాయంతో ఉచితంగా హైపో ద్రావణం తీసుకొని దోమలను తరిమికొట్టేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మంచి కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్వర్ బాషా, రామమూర్తి, మహేష్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త హల్వి బిఎం రమేష్ మరణవార్త

- చుడి ఉలిగయ్య మాధవరం ఎన్ రాఘవేంద్ర రెడ్డి

**కౌతాళం, జనవరి 30 (శ్రీచక్ర ):**



రా.. కదలిరా.. చంద్రబాబు నాయుడి పత్తికొండ బహిరంగ సభ ప్రాంగణం నందు కౌతాళం మండలం హల్వి గ్రామం తెలుగుదేశం పార్టీ కార్యకర్త %దీవీ%. రమేష్ తీవ్ర అస్వస్థతకు గురై వైద్యం కోసం ఆస్పరి గవర్నమెంట్ హాస్పిటల్ నందు చూపించగా వాళ్ళు వెంటనే మెరుగైన వైద్యం కోసం ఆదోనికి వెళ్లామన్నారు. ఆదోని లో ప్రైవేట్ మధు హాస్పిటల్లో చికిత్స పొందుతున్న సమయంలో విషయం తెలుసు కున్న తెదేపా నాయకులు ఎన్.రాఘవేంద్ర రెడ్డి మరియు చుడి ఉలిగయ్య.ఎన్. రామకృష్ణరెడ్డి, సురేష్ నాయుడు మధు హాస్పిటల్ కు చేరుకొని అక్కడి పరిస్థితి తెలుసుకొని చికిత్స నిమిత్తం 10000 ఆర్థిక సహాయం చేసి పరామర్శించారు. ఆ తరువాత నిన్నటి రోజున ఇంకా మెరుగైన చికిత్స కోసం కర్నూల్ అమిలియో హాస్పిటల్ కు వెళ్లి ఈరోజు చికిత్స పొందుతు మృతిచెందిన బిఎం రమేష్.. ఈ విషయం తెలుసుకున్న మాధవరం ఎన్.రాఘవేంద్రరెడ్డి చుడి ఉలిగయ్య తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు మృతి చెందిన బి.ఎమ్ రమేష్ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని వాళ్ళ కుటుంబానికి 25000 రూపాయలు ఆర్థిక సహాయం చేసారు.



## అహింసా విధానంలో దేశానికి స్వాతంత్ర్యం సాధించవచ్చు అని నిరూపించిన ఘనత మహాత్మా గాంధీజీదే

- మహిళలకు చీరలు పంపిణీ చేసిన సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ



**కర్నూలు, జనవరి 30 (శ్రీచక్ర):**

అహింసా పద్ధతిలో దేశానికి స్వాతంత్రం సాధించుకోవచ్చని నిరూపించిన ఘనత జాతిపిత మహాత్మా గాంధీజీ కే దక్కుతుందని సీనియర్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. మంగళవారం కర్నూల్ నగరంలోని బుధవారం పేటలో ఉన్న దళితవాడలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ ప్రపంచంలోని చాలా దేశాల్లో హింసాత్మక పద్ధతుల్లో దేశానికి స్వాతంత్రం సాధించుకున్న సందర్భాలు ఉన్నాయని చెప్పారు .కానీ అందుకు భిన్నంగా జాతిపిత మహాత్మా గాంధీ శాంతియుత పద్ధతుల్లో మన దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చి ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచారని చెప్పారు. ప్రపంచంలో అన్నిటికంటే మించినది స్వేచ్ఛాయుత వాతావరణం లో జీవించడం అని, అది మన దేశంలో మహాత్మా గాంధీ వల్లే సాధ్యపడిందని కొనియాడారు. నిజం పలకడం, అహింసా విధానం అవలంబించడం వంటివి నిజమైన ఆయుధాలని గాంధీ నిరూపించారని చెప్పారు. స్వాతంత్ర సంగ్రామంలో మహాత్మా గాంధీ వినియోగించిన సత్యాగ్రహం అనే ఆయుధం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని వివరించారు. దక్షిణాఫ్రికాలో తెల్ల, నల్లజాతీయుల మధ్య జరుగుతున్న వివక్షతను రూపుమాపడంలో మహాత్మా గాంధీ ఎంతో కృషి చేశారని చెప్పారు. దక్షిణాఫ్రికా స్వాతంత్ర పోరాటంలో మహాత్మా గాంధీ పాత్ర ఎంతో కీలకంగా మారిందని చెప్పారు మన దేశ స్వాతంత్ర పోరాటంలో కూడా మహాత్మా గాంధీ ఎంచుకున్న అహింసా విధానం అందరికీ ఆదర్శప్రాయం అన్నారు. స్వాతంత్రాన్ని తీసుకురావడంతో పాటు దేశంలో వివక్షతను, అంటరానితరాన్ని రూపుమాపడంలో మహాత్మా గాంధీ ఎంతో కృషి చేశారని వివరించారు. జాతిపిత మహాత్మా గాంధీ జీవితం నేటి తరం యువతకు ఆదర్శప్రాయమని వివరించారు. ముఖ్యంగా నిజం పలకడం ,అహింసా విధానాన్ని అవలంబించడం వంటి విధానాలను విద్యార్థులకు చిన్నతనం నుంచి అలవాటు చేయాలని చెప్పారు. ఇందుకోసం మహాత్మా గాంధీ జీవిత చరిత్రను ప్రతి విద్యార్థి తెలుసుకొనేలా కృషి చేయాలన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ అందించిన స్ఫూర్తితోనే ఆయన వర్ధంతి సందర్భంగా నగరంలోని దళితవాడలో మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారని సీనియర్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ వెల్లడించారు. మహాత్మా గాంధీ భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన చూపిన మార్గాలు మన హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయాయని చెప్పారు. ఆయన ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు.

## జగన్ అంటే ప్రజలకు నమ్మకం

**రాజమండ్రి,జనవరి30(శ్రీచక్ర) :**

నిజం అంటే వైఎస్ జగన్.. ఇది ప్రజల నమ్మకం అని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో మంగళవారం మీడియాతో మాట్లాడుతూ 'సత్యమేవ జయతే అని బాపూజీ అంటే.. అసత్యమేవ జయతే అంటాడు చంద్రబాబు' అంటూ ఫైర్ అయ్యారు.. చంద్రబాబు ప్రజలు నమ్మలేదు. పవన్ కల్యాణ్, లోకేష్ నమ్ముకున్నాడని ఎద్దేవా చేశారు. నిజం అంటే జగన్.. ఇది ప్రజల నమ్మకంగా అభివర్ణించారు. ప్రజల నమ్మకాన్ని దెబ్బతీయటం కోసం వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై చంద్రబాబు అసత్య ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఎమ్మెల్యేలు మార్పు గేమ్ ఆడితే చంద్రబాబు కన్ఫ్యూజ్ అయ్యి ఇప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. పేదవాడికి సహాయం చేస్తున్న వాడిని ఓడించండి అనడం విడ్డూరం అని దుయ్యబట్టారు.

## యన్.యచ్.340సి వెంట పైప్ లైన్ నిర్మాణ అనుమతికి సంబంధించి గార్గేయపురం వద్ద క్షేత్ర స్థాయి పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన



**కర్నూలు, జనవరి 30(శ్రీచక్ర):**

ముచ్చుమర్రి నుండి ఓర్వకల్లు మెగా పారిశ్రామిక హబ్ నీటి సరఫరా కోసం యన్.యచ్.340సి వెంట పైప్ లైన్ నిర్మాణం చేయుటకు కొరకు కావాల్సిన అనుమతులకు సంబంధించి ఉన్నత అధికారులకు నివేదికలు పంపుటకు గాను గార్గేయపురం గ్రామం వద్ద జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముచ్చుమర్రి నుండి ఓర్వకల్లు మెగా పారిశ్రామిక హబ్ నీటి సరఫరా కోసం పైప్ లైన్ వేయడం జరుగుతుందని అందులో భాగంగా నందికొట్కూరు నుండి గార్గేయపురం వరకు వేయాల్సిన పైప్ లైన్ కి సంబంధించి యన్.యచ్.340సి వారు అనుమతులు ఇవ్వాల్సి ఉండగా అందుకు సంబందించిన నివేదికలను పరిశీలించి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి అనుమతులు వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో పారిశ్రామిక శాఖ జోనల్ మేనేజర్ సోమశేఖర్ రెడ్డి, కర్నూలు ఆర్డీఓ హరిప్రసాద్, ఎన్‌హెచ్ఏఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఐ యశస్వికి ఏపీ హైకోర్టులో ఊరట

**అమరావతి,జనవరి30(శ్రీచక్ర) :**

ఎన్ఆర్ఐ యశస్వికి ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. తనపై సీఐడీ ఇచ్చిన లుక్ ఔట్ నోటీసును ఎత్తివేయాలని కోరుతూ ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్‌ను ఇప్పటికే సీఐడీ అరెస్టు చేసి 41ఏ నోటీసు ఇచ్చిందని న్యాయవాది ఉమేష్‌చంద్ర వాదనలు వినిపించారు. అరెస్టు చేసి 41ఏ నోటీసు ఇచ్చిన తర్వాత లుక్ ఔట్ నోటీసు కొనసాగించటం ఆర్టికల్ 21కి విరుద్ధమని పేర్కొన్నారు. ఈ నోటీసు కారణంగా విదేశాలకు వెళ్లాలంటే పిటిషనర్‌కు ఇబ్బందులుంటాయని, కొట్టివేయాలని కోర్టును కోరారు.

# డాక్టర్ ప్రమోద సామాజిక సేవలు అభినందనీయం



**కడప సిటీ, జనవరి 30 (శ్రీచక్ర) :**

డాక్టర్ ప్రమోద సామాజిక సేవలను అభినందిస్తూ, మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతిని ది పి విష్ణు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతృ శ్రీ ఐ .వి .ఎఫ్ క్లినిక్ పౌడర్, ప్రముఖ గైనిక్, లాప్రోస్కోపిక్ సర్జన్ అయినా డాక్టర్ వై. ప్రమోద సమాజ స్పృహ కలిగిన వైద్యులు అన్నారు. మంగళవారం సురక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఉచిత సంతాన సాఫల్య శిబిరం సందర్భంగా డాక్టర్ ప్రమోదను వారు పూల బొక్కేను అందించి శాలువాతో సత్కరించారు. స్వచ్ఛంద సంస్థ మాతృశ్రీ ఐ.వి.ఎఫ్ క్లినిక్ ఫౌండర్, ప్రముఖ గైనిక్, ల్యాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ వై.ప్రమోద సామాజిక స్పృహ కలిగిన వైద్యులు అని పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పేర్కొన్నారు. మంగళవారం సురక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఉచిత సంతాన సాఫల్య శిబిరం సందర్భంగా డా. ప్రమోద ను వారు అభినందించారు. పూల బొకేను అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మీకోసం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పి.విష్ణు మాట్లాడుతూ ప్రతి మంగళవారం సామాజిక సేవా దృక్పథంతో ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరాన్ని నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. స్త్రీ శక్తి సంస్థ అధ్యక్షురాలు సరస్వతి మాట్లాడుతూ యోగి వేమన విశ్వవిద్యాలయం పాలకమండలి ఎగ్జిక్యూటివ్ మెంబర్ గాను డాక్టర్ ప్రమోద విశేష సేవలు అందిస్తున్నారని తెలిపారు. సఖి ఫౌండేషన్ అధ్యక్షురాలు రహమతున్నీసా మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ద్వారా ప్రజలను చైతన్యవంతం చేస్తున్నారని డాక్టర్ ను అభినందించారు. తనను సత్కరించి వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులకు డాక్టర్ ప్రమోద ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిమవర్షిని ఫౌండేషన్ ఛైర్మన్ జి.రవి, బాసట స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు కె.ఈశ్వరయ్య, నారాయణ సేవా ట్రస్ట్ ప్రెసిడెంట్ సాయి కిరణ్, మీకోసం సంస్థ వాలంటీర్ శ్రీకాంత్, పవర్ ఫౌండేషన్ అధ్యక్షుడు బాల గురవయ్య, సఖి ఫౌండేషన్ మెంబర్ శారద పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమే



**ప్రొద్దుటూరు, జనవరి 30 (శ్రీచక్ర) :**

ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డి కి మాత్రమే దక్కుతుందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం ప్రొద్దుటూరు పట్టణంలోని రామేశ్వరం, ఎంపిడివో కార్యాలయం వద్ద వైఎస్ఆర్ ఆసరా 4వ విడత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేశారని, రెండు నెలల్లో ఎన్నికలు జరుగబో తున్నాయని, మంచి చేసిన వారికే ఓట్లు వేయాలని వివరించారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా వైఎస్ జగన్ బృహత్తర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఈయన పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. రెండు నెలల్లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు మళ్లీ సీఎం జగన్‌ను గెలిపించుకుంటే పథకాలన్నీ అందుతాయన్నారు. సీఎం జగన్ పాలనలో డ్వాక్రా రుణాలు మాఫీ, అమ్మఒడి, రైతు భరోసా, చేయూత, చేదోడు, వసతి దీవేన, విద్యా దీవేన, పిం ఛన్ కానుక, కాపు నేసోతం, ఈబీసీ నేస్తం, పేదలందరికీ ఇళ్లు, పట్టాల పంపిణీ, ప్రజల ఖాతాల్లోకి ఎలాంటి అవినీతి లేకుండా అందించారన్నారు. అనంతరం వైస్ ఛైర్మన్ బంగారు రెడ్డి మాట్లాడుతూ గతంలో చంద్రబాబు డ్వాక్రా మహిళల రుణా లను మాఫీ చేస్తానని చెప్పి మోసం చేస్తే సీఎం జగన్ మాత్రం ఇచ్చిన మాట ప్రకారం 4 విడతల్లో రుణాలు మాఫీ చేశారన్నారు. అబద్ధపు హామీలతో ఓట్లు అడిగే టీడీపీ నాయకులను ప్రజలు ప్రశ్నిం చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, 28వ వార్డ్ కౌన్సిలర్ పాతకోట ముని వంశీధర్ రెడ్డి, 29వ వార్డు కౌన్సిలర్ మోతుకూరి జయలక్ష్మి, 30 వార్డు కౌన్సిలర్ మీగడ దీప్తి, 24 వార్డ్ కౌన్సిలర్ కమల్ భాష, కో–ఆప్షన్ సభ్యుడు మల్లికార్జున యాదవ్, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి బాబు, పట్టణ అధ్యక్షురాలు కోనేటి సునంద, మున్సిపల్ అధికారులు, మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున, మెప్మా పీడీ కెజీయా, వైఎస్ఆర్సిపి మహిళా నాయకురాల్లు. నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# అందరితో సమానంగా నాయీ బ్రాహ్మణ వివాహాలు జరుపుకోవాలని కళ్యాణ మండపం ఏర్పాటు





- **ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి**

**ప్రొద్దుటూరు, జనవరి 30 (శ్రీచక్ర) :**

నాయీ బ్రాహ్మణులతో తమ కుటుంబానికి అవినాభావ సంబంధం వుందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక దువ్వూరు రోడ్డులో ఆయన స్వంత నిధులతో నాయీ బ్రాహ్మణ కళ్యాణ మండపం నిర్మాణానికి 1 కోటి 65 లక్షల విలువైన 33 సెంట్ల స్థలాన్ని వితరణగా అందజేశారు. అనంతరం వైసీపీ సంక్షేమ పథకాలతో రూపొందించిన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణులకు తమ కుటుంబంతో అవినాభావ సంబంధం వుందని, తన మేనమామ పాతకోట విజయ మోహన్ రెడ్డి కి ఓట్లేసి ఆదరించారని, తనకు వెన్నంటే వున్నారని వివరించారు. ప్రొద్దుటూరు పట్టణంలో నాయీ బ్రాహ్మణ, రజక కులస్థులకు మాత్రమే కళ్యాణ మండపాలు లేవని గుర్తు చేశారు. కానీ వారు లేనిదే ఏ కార్యము పూర్తవదని, పేద వారైన నాయీ బ్రాహ్మణులు వారి వివాహ సమయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా వుండాలని తనను గతంలో వారు కలిసి కళ్యాణ మండపం నిర్మాణానికి సహాయం కోరితే తాను ఈ సహాయం చేశానని, నిర్మాణానికి భవిష్యత్తులో ఆర్థిక సహాయం చేస్తానని తెలిపారు. ఈ కళ్యాణ మండపంలో తొలుత నాయీ బ్రాహ్మణ వివాహాలకే ప్రాధాన్యత ఇవ్వాలని, వారి వివాహాలు లేని తేదీనే ఇతరులకు అవకాశం ఇవ్వాలని, నాయీ బ్రాహ్మణ వివాహాలకు ఈ కళ్యాణ మండపంలో కేవలం మెయింటెనెన్స్ ఛార్జీలు మాత్రమే వసూలు చేయాలని వివరించారు. నాయీ బ్రాహ్మణులకు టిటిడి బోర్డు నందు సముచిత స్థానం కల్పించింది వైసీపీ ప్రభుత్వమేనని తెలిపారు. తాను రాజకీయాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని, ప్రొద్దుటూరు ప్రజల హృదయాలలో రాచమల్లు సుస్థిర స్థానం కోసమే తపన పడతారన్నారు. రానున్న ఎన్నికల సమయంలో టిడిపి వారు అబద్ధపు హామీలతో, బూటకపు ప్రచారాలతో ప్రజల ముందుకు వస్తారని, కానీ మీ సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేసిన పార్టీ ని, సహాయం చేసిన వారిని తిరిగి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబరు యానాదయ్య మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణుల కోసం దేవాలయాలలో ఉద్యోగాలు కల్పించింది వైసీపీ అని, కావున తిరిగి జగన్ ను, రాచమల్లు ను గెలిపించుకోవాలని కోరారు. 20వ వార్డు కౌన్సిలర్ నాగేంద్ర మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణ కళ్యాణ మండపం కోసం స్వంత నిధులతో 1కోటి 65 లక్షల విలువ చేసే స్థలాన్ని అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపిపి శేఖర్ యాదవ్ మాట్లాడుతూ ఇతరులకు సేవ చేసి సంతోషాన్ని పొందే వ్యక్తి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అని కొనియాడారు. ఆయన మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, వైసీపీ పట్టణాధ్యక్షులు కామిశెట్టి బాబు, పట్టణ మహిళా అధ్యక్షురాలు కోనేటి సునంద, ఆర్సీపిఏ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు, నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలుగా మారిన బిజెపి వైసిపిలను గద్దె దించాలి

- **సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర**

**కడప సిటీ, జనవరి 30 (శ్రీచక్ర) :**

ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలుగా మారిన బిజెపి, వైసిపిలను గద్దె దించాలి అని మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన జిల్లా సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో రెండవసారి అధికారం లోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అమలుపరుస్తూ, ప్రజలకిచ్చిన ఎన్నికల వాగ్దానాలకు తిలోదకాలిచ్చింది. నల్లధనం వెలికితీత, ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాల కల్పన వంటి హామీలను మంటగలిపింది. మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా నినాదాల ఆర్భాటాలే తప్ప ఒక్క మ్యానుఫ్యాక్చరింగ్ ఫ్యాక్టరీ కూడా ఏర్పాటు చేయలేకపోయారు. కేవలం ఒక్క మోడీ హయాంలోనే రూ. 100 లక్షల కోట్లు అప్పులుతెచ్చి, దేశాన్ని అప్పుల భారత్గాగా మార్చారు. ‘భేటీ బచావో– భేటి పడావో’ వంటి మాటలు శుష్కవాగ్దానాలుగా మిగిలి పోయాయి, కేంద్ర ప్రభుత్వం అత్యంత నిరంకుశంగా 3 వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకొచ్చి రైతాంగ ఆగ్రహాన్ని చవిచూసింది. మతోన్మాదాన్ని రెచ్చగొట్టేలా ముస్లిం మైనారిటీలను టార్గెట్ చేస్తూ సిఏఏ, ఎన్ఆర్సి, ఎన్పీఆర్లను తెచ్చింది. మత విద్వేషాలను, ప్రాంతీయ విభేదాలను రెచ్చగొట్టడం. ద్వారా రాజకీయ లబ్ధిపొందేందుకు బిజెపి చేస్తున్న కుట్రలను వ్యతిరేకిస్తూ ‘బీజెపి హఠావో భారత్ బదావో’ లాంటి స్ఫూర్తిదాయకమైన ఉద్యమాలను చేపట్టింది సిపేట.కార్మికవర్గం పోరాడి సాధించుకున్న పనిగంటలు, హక్కులను హరిస్తున్నది. ప్రభుత్వరంగ సంస్థలను తెగనమ్ముతున్నది. 32 మంది ప్రాణత్యాగాలతో ఆంధ్రుల హక్కుగా సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని తెగనమ్మడానికి పూనుకున్నది. పెట్రోల్, డీజల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలను ఇబ్బడిముబ్బడిగా పెంచింది. కరోనా విపత్కర కాలంలో రూ. 21 లక్షల కోట్లతో ఆత్మ నిర్భర్ ప్యాకేజీ ప్రకటించి కార్పొరేట్లకు ప్రయోజనం చేకూర్చింది. రైల్వే, ఓడరేవులు, ఎయిర్పోర్టులు, బ్యాంకులు, ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్. తపాలా, విద్యుత్, గ్యాస్ నిక్షేపాలు, గనులు, జాతీయ రహదారులను ప్రైవేటీకరించేందుకు సిద్ధమైంది. సిబిఐ, ఈడి, ఐటి వంటి స్వతంత్ర దర్యాప్తు సంస్థలను బిజెపి తన రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నది. 8 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి రాష్ట్ర ప్రజలపై రూ.50 వేల కోట్ల భాగాలను మోపింది. వ్యవసాయానికి, గృహ అవసరాలకోసం విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటు పేరుతో బినామీ కంపెనీల ద్వారా రూ.35 వేల కోట్ల భారీ కుంభకోణానికి తెరలేపింది. వ్యవసాయ, పారిశ్రామిక, నీటిపారుదల రంగాలను నిర్వీర్యం చేసింది. రూ. 10 వేట కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగిన అమరావతి రాజధాని నిర్మాణాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రపూరితంగా వ్యవహరించింది.. అగ్రిగోల్డ్ బాధితులకు పూర్తి న్యాయం చేయకుండా తాత్సార వైఖరి అవలంబించింది. అసలైన భూ హక్కుదారులకు అన్యాయం జరిగేలా ఆంధ్రప్రదేశ్ భూ హక్కుల చట్టం (ఏపీ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ 27/2023) తీసుకొచ్చింది. రాష్ట్రంలోని 19 జిల్లాల్లో 477 మండలాల్లో కరువు విలయతాండవం చేస్తుంటే, కేవలం 103 మండలాలను మాత్రమే జగన్ సర్కార్ కరువు ప్రాంతాలుగా ప్రకటించి చేతులు దులుపుకుంది. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ అటకెక్కించింది. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ లేదు. దళిత, మైనారిటీ వర్గాలకు, మహిళలకు మాన, ప్రాణాలకు రక్షణ కరువైంది. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు ఉద్యోగ భద్రత కరువైంది. సిపియస్ రద్దు, పికరి అమలు హామీలకు మంగళం పాడింది. అంగన్వాడీలు, ఆశాలు, మధ్యాహ్న భోజన, మునిసిపల్, సర్వశిక్ష అభియాన్ కార్మికులు, వలంటీర్లు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు చేస్తున్నా పాలకుల చెవికెక్కడం లేదు. ప్రజా ఉద్యమాలను కర్కశంగా అణచివేసేందుకు ప్రయత్నిస్తున్నది. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెలా 1వ తేదీన జీతాలు చెల్లించలేని దుస్థితికి రాష్ట్రాన్ని తీసుకొచ్చింది. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్ నాగ సుబ్బారెడ్డి , బసరునిషా , ఏం వి సుబ్బారెడ్డి , సి.సుబ్రహ్మణ్యం, ఎన్ వెంకట శివ, పి చంద్రశేఖర్, పి సుబ్బరాయుడు,వి.వీరశేఖర్, కేసీబాదుల్లా , సురేష్, మద్దిలేటి,బొమ్మన బోయిన వెంకట్రామ్, ఏ. శివరాం, కే మునయ్య, బ్రహ్మం, మస్తాన్, నారాయణ లు పాల్గొన్నారు.




# ఎమ్మార్వో ఆఫీస్‌లో అధికారులు కూల్చివేసిన ఇందు దేవాలయం ఉన్నారా నిర్మాణ పనులు రేపటి నుండి మొదలు

- **ఇదిహిందువులవిజయం**

**కడప సిటీ, జనవరి 30 (శ్రీచక్ర) :**



బీజేపీ నాయకులు హిందూ సంఘాలు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన. విజయ్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షకు ప్రభుత్వ అధికారి ఎం ఆర్ ఓ దిగి వచ్చి క్షమాపణ చేపిన ఎం ఆర్ ఓ. పిమ్మట ఆర్డీవో, కడప డి.ఎస్.పి సహకారంతో పార్టీ నాయకులు దీక్ష విరమించారు. ఈ సందర్భంగా బొమ్మన. విజయ్ మాట్లాడుతూ ఎమ్మార్వోఆఫీస్ ప్రాంగణంలో ఉన్న పాత దేవాలయాలను, తిరిగి రేపటి నుంచి పునఃనిర్మాణం పనులు మొదలు పెడతామని హామీ ఇచ్చిన అధికారులు. భవిష్యత్ లో కుడా హిందూ దేవాలయలలో ఎలాంటి పనులు చేయాలన్న హిందూ సంఘం కమిటీ సభ్యులకు తెలిపిన తరువాత చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.

# తెలుగుదేశం పార్టీని ఆదరించండు మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

**ప్రొద్దుటూరు, జనవరి 30 (శ్రీచక్ర) :**



ప్రొద్దుటూరులో తెలుగుదేశం జెండా ఎగురవేస్తామని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అన్నారు. బాబు షురిటి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా 57వరోజు ప్రొద్దుటూరు మండల పరిధిలోని సోములవారిపల్లె పంచాయితీ పెన్నా నగర్‌లో తెలుగుదేశంపార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మానిపెస్టోను ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, నాయకులు నంద్యాల కొండారెడ్డి, తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి, స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ సాంబశివుడు, స్థానిక నాయకులు మాజీ ఎంపిటిసి షామిర్ గఫార్ బేపారి గౌస్ బాషా ఆరిఫ్ షరిఫ్ఫ్ ఆటోబాషా ఖాసీం సుబ్బారాయుడు నిజాం మాహాబుబ్ షరీఫ్ పల్లేటి రాముడు గంగాధర్ విజయ్ వికటర్ నాగేశ్వరరావు రామచంద్రారెడ్డి హుస్సేనాబాషా మహబూబ్ బాషా షాహిల్ బాబు ఖాదరవల్లి కళ్యాణ్ బాలయ్య శేఖర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు పాములేటి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలి

- ప్రత్యేక హోదా విభజన హామీల అమలు సాధన సమితి డిమాండ్

**భీమవరం, జనవరి 30 (శ్రీచక్ర) :**

భీమవరం స్థానిక ప్రకాశం చౌక్ సెంటర్‌లో రాష్ట్రానికి ప్రత్యేకహోదా, నిధులు, రాజధాని నిర్మాణానికి, వెనుకబడిన జిల్లాలు, ప్రాంతాలకు ప్యాకేజీలు, నిధులు, రైల్వేజోన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గాంధీ వర్ధంతి, అమర వీరుల దినం పురష్కరించుకొని గాందీ చిత్ర పఠానికి పూలమాలవేసి ఆంధ్రుల హక్కుల ఆత్మ గౌరవ దీక్ష ప్రత్యేక హోదా విభజన హామీల సాధన సమితి ఆద్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ దీక్షలో పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జె.ఎన్.వి గోపాలన్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ను విడదీసినప్పుడు పార్లమెంట్‌లో ఆనాడు బిజెపి పార్లమెంట్‌లోనూ, మోడి ఆంధ్ర రాష్ట్రానికి వచ్చినపు ఆంధ్ర రాష్ట్రానికి 10 సంవత్సరాలు పాటు ప్రత్యేకహోదా ఇస్తాం అని హామీ ఇచ్చారు. మోడి అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలు అయ్యింది. కాని ఇంతవరకు రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాష్ట్రానికి ప్రకటించకుండా బిజెపి రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందన్నారు.గత 5ఏళ్ళుగ ఈ పోరాటం కొనసాగుతోందన్నారు. విభజన హామీలులో ఉన్నటువంటి కడపలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మిస్తాం,విశాఖాకు రైల్వేజోన్ ఇస్తాం,రాజదాని నిర్మానానికి నిధులు ఇస్తాం, పోలవరం ప్రాజెక్టు నిధులు ఇస్తాం అన్నారు కాని ఇవేమి కూడా ఏ ఒక్కటి ఇచ్చిన పాపానపోలేదు కదా రాష్ట్రంలో ఉన్నటువంటి ఒక్కగానొక విశాఖ స్టీల్ ప్లాంట్‌ని అమ్మకానికి పెట్టి రాష్ట్రానికి బిజెపి ప్రభుత్వం ద్రోహం చేసిందన్నారు.



రాష్ట్రంలో ఉన్నటువంటి వైసిపిప్రభుత్వం, వైసిపి ఎంపిలు గాని పార్లమెంట్‌లో విభజన హామీలు గురించి నోరుమెదపకుండా వ్యవహరిస్తూ రాష్ట్రానికి ద్రోహం చేసే విధానాలన్నింటికి సై అంటున్నారు. జగన్ మోహన్ రెడ్డిగారు అంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆంధ్రులను వెన్ను పోటు పొడిచారని గోపాలన్ అన్నారు. సిపిఐ జిల్లా సమితి కార్యదర్శి కోనాల భీమారావు మాట్లాడుతూ 2014లో ఎపి విభజన సందర్భంగా పార్లమెంట్ సాక్షిగా ఎపికి ఇచ్చిన విభజన హామీలు వేటిని అమలు చేయకుండా తాత్సారం చేస్తున్నారని మండిపడ్డారు.2014 ఎన్నికల సందర్భంగా తిరుపతి వచ్చిన నరేంద్ర మోడి గారు తిరుపతి వెంటకన్న సాక్షిగా ఎపికి విభజన చేసి నష్టాన్ని చేకూర్చారు. బిజెపి అధికారంలోకి వస్తే ఎపి పూర్తిస్తాయిలో అభివృద్ధికావడంకోసం 5ఏళ్ళపాటు ప్రత్యేక హోదా అమలు ఇస్తామని తిరుపతి బహిరంగ సభలో హామీఇచ్చారు. కాని ఆ హామీ ఏమైందని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కౌలురైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. హరిబాబుగారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తే కొన్ని రాయితీలు సౌకర్యాలు వస్తాయి ఈ రాయితీలు ఎప్పుడైతే వచ్చాయో రాష్ట్రానికి ప్రాజెక్టులు, కంపెనీలు,పరిశ్రమలు వస్తాయి ఫలితంగా ఉద్యోగ ఉఫాధి అవకాశాలు వస్తాయి తద్వారా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. నిరుద్యోగ యువతీ,యువకులు, ప్రజానీకం ప్రత్యేకహోదా సాదనకై జరిగే ఈ దశలవారీ కార్యక్రమాలన్ని బలరపర్చిలి. పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.వాసుదేవరావు, సిపిఎం జిల్లా సమితి నాయకులు చెల్లబోయిన రంగారావు,మల్లుల సీతారాంప్రసాద్ కాంగ్రెస్ పార్టీ భీమవరం నియోజకవర్గ ఇన్‌చార్జీ వంశీరెడ్డి, శ్రీను, పార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి దండు శ్రీనువాసరాజు, వెంకటపతిరాజు, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ, సిపిఎం పార్టీ కార్యకర్తలు కలిపిండి సత్యనారాయణ,ఎం. ఆంజనేలు, దేగల నాగు తదితరులుపాల్గొన్నారు.

## ప్రతీఒక్కరూ సత్యం అహింసా మార్గంలో పయనించాలి : డా. చప్పిడ



**కరప, జనవరి 30 (శ్రీచక్ర) :**

ప్రతీఒక్కరూ సత్యం అహింసా మార్గంలో పయనించాలని డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ఈమేరకు కాకినాడ స్థానిక గాంధీనగర్ అలయన్స్ క్లబ్ అఫ్ స్వాతి హెల్పింగ్ హాండ్స్ వారి ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు అలై కిరణ్ కుమార్ అధ్యక్షతన గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆరోగ్యవిభాగ కార్యనిర్వాహక కార్యదర్శి అలై డా. చప్పిడి వెంకటేశ్వరరావు, విశిష్ట అతిధిగా డిస్ట్రిక్ట్ 106 పూర్వ గవర్నర్ అలై కొవ్వూరి మునిరెడ్డి, గౌరవ అతిధిగా క్లబ్స్ వైస్ గవర్నర్ అలై వనుం శ్రీనివాస్ పాల్గొన్నారు ఈ సందర్భంగా డా. చప్పిడి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సత్యం,అహింసా మార్గంలో నడవాలని అన్నారు జాతిపిత మహాత్మా గాంధీ అహింసా మార్గంలో బ్రిటిష్ వారితో స్వాతంత్ర పోరాటం చేసారని ప్రస్తుత కాలంలో యువత ఎక్కువగా చెడు అలవాట్లకు బానిసలై ప్రక్కదారి పడుతున్నారని మనదేశంకోసం పోరాటం చేసి ప్రాణాలు అర్పించిన గాంధీ మహాత్ముడు అలాగే ఎందరో స్వతంత్ర సమరయోధుల జీవిత చరిత్ర ప్రతిఒక్కరూ తెలుసుకుని దేశం పట్ల, సమాజం పట్ల గౌరవ భావం కలిగి ఉండాలని కోరారు. ఈ సందర్భంగా మునిరెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ అంతటి గొప్ప వ్యక్తి ప్రపంచంలోనే ఎవ్వరు లేరని వారి జీవితం ఎందరికో ఆదర్శం అని అన్నారు. శ్రీనివాస్ మాట్లాడుతూ తల్లితండ్రులు పిల్లలకు చిన్నతనం నుండే దేశనాయకుల చరిత్రను గూర్చి అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి అలై పెంకే గోవిందరాజు, మెర్లో మెంబర్ అలై సి. హెచ్ వరప్రసాద్, జెడ్ సి అలై దుర్గా సుభద్ర, అలై గణేష్, అలై మణికంఠ అలై నీలపాల శ్రీనివాస్, అలై మద్దా వికాష్ తదితరులు పాల్గొన్నారు.

## గావ్ చలో కార్యక్రమం విజయవంతం చేయండి : బీజేపీ నాయకులు



**కిర్లంపూడి, జనవరి 30 (శ్రీచక్ర) :**

పల్లెకు పోదాం కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామానికి నరేంద్ర మోడీ అందించిన సంక్షేమ పథకాలను వివరించేందుకు పల్లెకి పోదాం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా నాయకులు అన్నారు. దేశ ప్రధాని మోడీ పిలుపు మేరకు ఫిబ్రవరి 9,10,11తేదీల్లో తలపెట్టిన గావ్ ఛలో (పల్లెకి పోదాం) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. కాకినాడ జిల్లా కిర్లంపూడి మండల అధ్యక్షులు యడాలి రాంబాబు ఆధ్వర్యంలో రామకృష్ణాపురం గ్రామంలో మండల బీజేపీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టా మంగరాజు, జిల్లా కిసాన్ మోర్చా సింగిల్ దేవి సత్తి రాజు,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వరాల బాబు,జగ్గంపేట నియోజవర్గ కన్వీనర్ దాట్ల కృష్ణ వర్మ,కిర్లంపూడి మండల ఉపాధ్యక్షులు జ్యోతుల వరప్రసాద్,దొడ్డప్పారావు,కంటా కాశీ విశ్వనాథం,బిజెపి కిర్లంపూడి మండలం ఓబిసి మోర్చా అధ్యక్షుడు శరకణం రాజబాబు హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో,రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.అలాగే ప్రధాన మంత్రి మోడీ పాలనకు ఆకర్షితులై పార్టీలో చేరిన పలువురుని పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

## కిర్లంపూడి నూతన ఎస్సైగా షేక్ జబీర్



**కిర్లంపూడి, జనవరి 30 (శ్రీచక్ర) :**

కిర్లంపూడి ఎస్సైగా షేక్ జబీర్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు.ఈయన ఇప్పటివరకు కాకినాడ పోర్టు ఎస్సైగా విధులు నిర్వహించి కిర్లంపూడి బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు ఎస్సైగా విధులు నిర్వర్తించిన పి.ఉమామహేశ్వరరావు కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయానికి వి.ఆర్ కి వెళ్ళినట్లు తెలిపారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై జబీర్ మాట్లాడుతూ త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలో అన్ని గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలను అదుపులో ఉంచేందుకు కృషి చేస్తానన్నారు.

## భీమవరం బాడీ బిల్డింగ్ అండ్ మోడలింగ్ ఛాంపియన్షిప్ 2024 పోటీలు ప్రారంభం



**భీమవరం, జనవరి 30 (శ్రీచక్ర) :**

భీమవరం త్రీ టౌన్ లోని కె .12 జిమ్ మూడో వార్షికోత్సవం సందర్భంగా మిస్టర్ భీమవరం బాడీ బిల్డింగ్ అండ్ మోడలింగ్ ఛాంపియన్షిప్ 2024 పోటీలను వన్ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిమ్ 3వ, వార్షికోత్సవ కేకును కట్ చేసి మాట్లాడుతూ, జిమ్ వార్షికోత్సవం పురస్కరించుకుని పోటీలు ఏర్పాటు చేసి బాడీ బిల్డింగ్ యువతను ప్రోత్సహించడం స్ఫూర్తినిచ్చే కార్యక్రమమని, పేద కుటుంబాలకు చెందిన యువకులను కూడా బాడీ బిల్డింగ్ లో ట్రైనింగ్ ఇచ్చి ప్రోత్సహిస్తున్న కె . 12.జిమ్ అధినేత షేక్ ఖాసింను అభినందించారు. ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్ర భాడీ బిల్డింగ్ అసోసియేషన్ కార్యదర్శి వాడపల్లి శ్రీనివాసరాజు ,జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కటారి రవిశంకర్, విజ్ఞాన వేదిక సేవా సంస్థ అధ్యక్షులు అల్లు శ్రీనివాసులు మాట్లాడుతూ బాడీ బిల్డింగ్ రంగంలో ఎంతో మంది క్రీడాకారులను జాతీయ స్థాయి ప్రతిభవంతులుగా శిక్షణ ఇచ్చిన కాశీం సేవలను కొనియాడారు. అనంతరం పోటీలలోని జూనియర్ విభాగంలోని విజేతలకు ట్రాఫిక్ ఎస్ఐ నాగలక్ష్మి చేతుల మీదుగా జ్ఞాపికలు అందజేశారు. డాట్ హాలిడేస్ ట్రావెల్స్ సంస్థ మేనేజర్ రాజశేఖర్ సౌజన్యంతో విజేతలకు నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విస్సాకొడేర్ సర్పంచ్ బొల్లా శ్రీనివాస్, వలవల ఫణి, కొక్కిరీ చిట్టిబాబు, శనగవరపు గోవర్ధన్, షేక్ ఖాజీ, ఆర్.కె. రిచ్చిలు పాల్గొన్నారు.

## లోకేశ్‌తో వైసిపి ఎమ్మెల్యే భేటీ

**అమరావతి,జనవరి30(శ్రీచక్ర) :**

ఏపీ రాజకీయాల్లో నేడు ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. వైసీపీ ఎమ్మెల్యే ఆదిమూలం హైదరాబాదులో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కలిశారు. టీడీపీలో చేరే అంశంపై ఆదిమూలం లోకేష్‌తో చర్చిస్తున్నారు. ఈ సమావేశానికి ఆదిమూలం తన కుమారుడితో కలిసి వచ్చారు. కోనేటి ఆదిమూలంకు ఈసారి ఎమ్మెల్యే సీటు నిరాకరించిన వైసీపీ అధిష్ఠానం ఆయనకు తిరుపతి ఎంపీ టికెట్ ఇవ్వజూపింది. ఈ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం మంత్రి పెద్దిరెడ్డి, ఆయన తనయుడు ఎంపీ మిథున్ రెడ్డిలపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ నేపథ్యంలో వైసిపి రాష్ట్ర రాష్ట్ర హైకమాండ్ ఎమ్మెల్యే ఆదిమూలంపై చర్యలు తీసుకోనున్నట్టు ప్రచారం జరుగుతుండడంతో హఠాత్తుగా ఆదిమూలం తన తనయుడు సుమన్ కుమార్తో కలిసి లోకేష్‌ను కలిశారు. త్వరలో ఆయన చంద్రబాబునాయుడు సమక్షంలో టిడిపి చేరనున్నట్లు సమాచారం.

## ముగిసిన 67వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్





**భీమవరం, జనవరి 30 (శ్రీచక్ర) :**

67వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ రోప్ స్కిపింగ్ విభాగంలో అండర్-14, 17 మరియు 19 విభాగాలలో బాలురు మరియు బాలికల పోటీలు భీమవరం శ్రీ చింతలపాటి బాపిరాజు స్మారకోన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా ముగిసాయి. ఈ పోటీలలో 13 జిల్లాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారని జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరి పి .ఎస్ .ఎన్ . మల్లేశ్వరరావు తెలిపారు. ఈ ముగింపు ఉత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జిల్లా విద్యాశాఖధికారి ఆర్. వెంకట రమణ, పాఠశాల కరస్పాండెంట్ కూనపరాజు రామకృష్ణంరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.శ్రీనివాసరావు, బిఈడి కళాశాల ప్రిన్సిపాల్ శ జెట్టి షకీల వ్యాయామ ఉపాధ్యాయులు మహమ్మద్ ఖద్దూస్, ఆర్ రామకృష్ణ, జి పి సి శేఖర్ రాజు,బి .వి .రామబద్రిరాజు, నర్మద, విజయశ్రీ, వాణి, సునీత పాల్లొన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి,స్కూల్ కరస్పాండెంట్ , ప్రధానోపాధ్యాయులు బహుమతి ప్రధానోత్సవం చేసారు.

## సాటి మెకానిక్‌ను ఆదుకున్న మెకానిక్ సోదరులు



**ఉదయగిరి/వింజమూరు, జనవరి 30 (శ్రీచక్ర) :**

వింజమూరు పంచాయతీ పరిధిలోని బీసీ కాలనీకి చెందిన బైక్ మెకానిక్ మహమ్మద్ రఫీ తన విధులు నిర్వహించుకొని స్వగ్రామానికి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్రమైన గాయాలైన విషయం తెలిసిందే కాగా ఆయన చికిత్స నిమిత్తం వింజమూరులోని తోటి మెకానికులు షేక్ రసూల్ షేక్ బుడ్డా తన సోదర మెకానిక్‌లో సహాయంతో సుమారు 30 వేల రూపాయలను వసూలు చేసి రఫీకి అందజేశారు ఈ విధంగా తోటి మెకానిక్ ను ఆదుకునే ఉదారత గుణాన్ని చాటుకున్నారు ఉడతా భక్తిగా ఈ చిరు సహాయాన్ని ఆయనకు అందజేస్తే కొంతవరకైనా సహాయపడుతుందని ఉద్దేశంతో ఈ పని చేశామని వారు తెలిపారు.

## నారా భువనమ్మ నిజం గెలవాలి యాత్ర విజయవంతం చేయాలని కోరుతున్న తెదేపా మండల కన్వీనర్ మావిళ్ళపల్లి ఓంకార్

**ఉదయగిరి/కొండాపురం, జనవరి 30 (శ్రీచక్ర) :**



కొండాపురం మండలం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ మామిళ్ళపల్లి ఓంకార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుతో తల్లడిల్లి మృతి చెందిన వారి కుటుంబన్ని పరామర్శించేందుకు ఫిబ్రవరి 1వ తేదీన నియోజకవర్గం లోని కొండాపురం మండలం కొమ్మి గ్రామం లో హరిజనవాడ నందు మధ్యాహ్నం 12.00 గంటలకు నిజం గెలవాలి కార్యక్రమం నియోజకవర్గ ఇన్చార్జ్ బొల్లినేని వెంకట రామారావు ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో నారా భువనేశ్వరమ్మ పాల్గొననున్నారు. ఆమె చేపట్టే నిజం గెలవాలి యాత్రకు తోడుగా కలిసి నడుద్దాం అని పిలుపునిచ్చారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, అలాగే వివిధ పదవుల్లో ఉన్న మహిళ నాయకులు, మహిళలు కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.కొండాపురం మండలం లోని అన్ని గ్రామ పంచాయతీలలో ఆయా గ్రామ టిడిపి నాయకుల చొరవ తీసుకొని, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, ముఖ్యంగా మహిళా కార్యకర్తలు, టిడిపి అభిమానులు విరివిగా ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.

# ఎస్ఆర్‌కెఆర్ విద్యార్థులకు బాడీ బిల్డింగ్ పోటీల్లో మెడల్స్

**భీమవరం, జనవరి 30 (శ్రీచక్ర) :**

విద్యార్థుల్లో క్రీడల్లో రాణిస్తే మంచి శారీరక శక్తితో పాటు స్పోర్ట్స్ కోటాలో కూడా మంచి ఉద్యోగాలు పొందవచ్చునని భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ పేర్కొన్నారు. సివిల్ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ విద్యార్థి జి ఈశ్వరరావు ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 10వ తేదీన జరిగిన బాడీ బిల్డింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్స్ సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని, గత 15 రోజులుగా జేఎన్టీయూకే ఇంటర్ కాలేజీ ఎట్ క్రీడా పోటీలలో విజేతలైన క్రీడాకారులకు అభినందన కార్యక్రమం కళాశాల మేనేజ్మెంట్ మీటింగ్ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా మూడో సంవత్సరం సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థిని పి సత్య వేణి ఇంటర్ కాలేజ్ పోటీల్లో అథ్లెటిక్స్ లో సిల్వర్ మెడల్స్ సాధించడంతోపాటు జాతీయస్థాయి పోటీల్లో కూడా ఎంపికై ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో కూడా పాల్గొని కళాశాలకు మంచి కీర్తి తీసుకువచ్చారని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ హరిమోహన్ మాట్లాడుతూ అథ్లెటిక్స్ పోటీల్లో బి చైతన్య లహరి ఎం శ్యామల కే నవీన కూడా విజయం సాధించారని పేర్కొన్నారు. మెన్స్ అథ్లెటిక్ పోటీల్లో ఎస్ రవి నాయక్ బ్రాంజ్ మెడల్ సాధించారు అన్నారు. జేఎన్టీయూ కే తరఫున చెన్నైలో జరిగిన ఫుట్బాల్ పోటీల్లో కే జాన్ డేవిడ్ ప్రాతినిధ్యం వహించారు అదేవిధంగా పవర్ లిఫ్టింగ్ లో కే వెంకటేష్ సిల్వర్ మెడల్ సాధించారు అన్నారు. జెఎన్టి కే తరఫున సౌత్ జోన్ లో నెట్ బాల్ లో బి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణమరాజు మాట్లాడుతూ ఇంటర్ కాలేజీ తో పాటు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ నేషనల్ లెవెల్ పోటీల్లో గత 15 రోజుల్లో తమ విద్యార్థులు పాల్గొని తమ కళాశాలకు మంచి కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చారని క్రీడాకారులను అభినందించారు. కార్యక్రమంలో క్రీడాకారులతో పాటు అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ జి సారిక తదితరులు పాల్గొన్నారు.





# వైయస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాలు

**ఉదయగిరి/వింజమూరు, జనవరి 30 (శ్రీచక్ర) :**

లివైయస్సార్ ఆసరా 4వ విడత సంబరాలు కార్యక్రమాన్ని ఉదయగిరి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.తదుపరి మేకపాటిని సాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి పొదుపు మహిళలతో కలిసి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నుంచి జరిపారు.4 విడతలుగా ఆసరా పథకం ద్వారా నాలుగు కోట్ల 64 లక్షలు 5490 మంది అక్క చెల్లెమ్మలకు రూపాయలు చెక్కులను మంగళవారం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పొదుపు సంఘాల మహిళలకు అందజేయడం జరిగిందని తెలియజేశారు. శ్రీనిధికి ఒక కోటి 65 లక్షలు 33 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ కింద 271 స్వయం సహాయ సంఘాలకు 19 కోట్ల 46 లక్షలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పొదుపు మహిళా సంఘాలు 2019 ఏప్రిల్ నాటికి తీసుకున్న రుణాల మొత్తం నాలుగు విడతలుగా ప్రభుత్వమే తీర్చే విధంగా వైయస్సార్ ఆసరా పథకాన్ని చేపట్టారన్నారు. అందులో భాగంగా 4వ విడతలుగా ఆర్థిక సహాయం మంజూరుకు మంగళవారం శ్రీకారం చుట్టారన్నారు.ఇందులో భాగంగా వింజమూరు మండలానికి సంబంధించి 4వ సభ్యులకువారి పొదుపు ఖాతాల్లో జమ చేయడం జరిగిందని పాత బకాయిలు అన్నీ కూడా వడ్డీతో సహా అందించడం వల్ల మహిళా సంఘాలు అన్ని ఆర్థికంగా బలోపేతమై వారు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ఆయన తెలిపారుప్రతి ఒక్క మహిళ కూడా వారు పొదుపు చేసుకున్నందుకు ఆ సంఘాల ద్వారా మంచి రేటింగ్ కూడా జరిగి బ్యాంకు నుండి మరింత ఎక్కువగా రుణ సదుపాయం పొందే అవకాశం ఉందన్నారు.సంఘాలు నిర్వహించే యూనిట్లు అన్ని కూడా నిలదొక్కుకొని మరింత ఆదాయం చేకూరాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలో అన్ని మహిళా సంఘాలకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. 2014 ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబు పొదుపు రుణాలను మాఫీ చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక పొదుపు మహిళలను మోసం చేసిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీ మేరకు వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా పొదుపు సభ్యుల ఖాతాల్లో విడతల వారీగా నగదు జమచేస్తూ ఆదుకుంటున్నారని తెలిపారు.పొదుపు మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా వైఎస్సార్ చేయూత, సున్నావడ్డీ, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని వివరించారు. పొదుపు మహి ళలు ప్రభుత్వం అందజేస్తున్న



నగదును ఉపాధికి వినియోగించుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. అనంతరం వైఎస్సార్ ఆసరా నమూనా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సాల్మన్ రోజ్ ఏ పి డి శేషారెడ్డి జడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి రేవు నూరి శ్రీనివాసులు రెడ్డి సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ మద్దూరు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సర్పంచ్ నల్లగొండ సుజనా సొసైటీ చైర్మన్ మలిరెడ్డి విజయకుమార్ రెడ్డి రమేష్ రెడ్డి బండి కృష్ణారెడ్డి నల్లగొండ రాయుడు పోల్బోయిన వెంకటేశ్వర్లు నీలం సంజీవరెడ్డి దేగ వంశీ దాట్ల రమణారెడ్డి భోగిరెడ్డి వెంకటరమణారెడ్డి సూరం వినోద్ రెడ్డి ఆనంది శ్రీనివాసులు పల్లా ప్రసాదరెడ్డి పల్లా పురుషోత్తం గువ్వల కృష్ణారెడ్డి మద్దూరి చిన్ని కృష్ణారెడ్డి బయ్యపురెడ్డి విజయ్ కృష్ణారెడ్డి బండి కృష్ణారెడ్డి ఆర్ సుధాకర్ రెడ్డి రోడ్డ వెంగమ్మ గోపి షేక్ నజీర్ భాష వైయస్సార్ ఆసరా పథకం సూపర్వైజర్లు సిబ్బంది తదితరులున్నారు.

# వైసీపీ పాలనలో సర్పంచ్‌లకు నిధులు లేవు, విధులు లేవు

- **కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆర్థిక సంఘం నిధులను తను తీసుకొని, విధులను గ్రామ సచివాలయానికి, వాలంటీర్లకు అప్ప చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం**
- **నిధులు,విధులు లేక ఉత్సవ విగ్రహాలుగా మారిన సర్పంచ్‌లు**
- **గ్రామ స్వరాజ్యం కోసం కలలు కన్న గాంధీజీ వర్ధంతి రోజు ఆందోళన చేస్తున్న సర్పంచులు**
- **న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి.**
- **నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి**

**నెల్లూరు, జనవరి 30 (శ్రీచక్ర) :**

తమకు నిధులు,విధులు ఇవ్వాలని కోరుతూ గాంధీ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర సర్పంచ్ ల సంఘం,రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో నెల్లూరు గాంధీ బొమ్మ సెంటర్ వద్ద గల గాంధీ విగ్రహం వద్ద ఈరోజు సర్పంచ్ లు నిరాహార దీక్ష చేపట్టారు.ఈ దీక్షా శిబిరాన్ని మాజీ జడ్పీటీసీ సభ్యులు,నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి ప్రారంభించి వారికి సంఘీభావం తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం గురించి గాంధీజీ కన్న కలలు నిజం చేయడం కోసం నాటి ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ గారు 73,74 రాజ్యాంగ సవరణల ద్వారా గ్రామ పంచాయితీలకు అనేక అధికారాలు కల్పించడంతో పాటు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జనాభా నిష్పత్తి ప్రకారం గ్రామ పంచాయతీ లకు నేరుగా నిధులు ఇచ్చే విధంగా చట్ట సవరణ చేశారు.అప్పటి నుండి కేంద్ర ప్రభుత్వం తలసరి గ్రాంట్ క్రింద పంచాయతీలకు నేరుగా నిధులు ఇస్తు వచ్చారు.అయితే మన రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీలకు ఇచ్చిన 14,15 వ ఆర్థిక సంఘం నిధులు రూ.8,600 కొట్లును రాష్ట్ర ప్రభుత్వ దారి మళ్లించి తమ అవసరాలకు వాడుకొన్నది.ఇది పూర్తిగా ఆర్థిక సంఘం నియమ నిబంధనలు పూర్తిగా విరుద్ధం. ఆర్థిక సంఘం నిధులు దారి మళ్ళించడం వలన ప్రజల నుండి ఎన్నికైన సర్పంచ్ లు గ్రామాలలో చిన్న,చిన్న పనులు కూడా చేయలేక పోతున్నారు. గ్రామాలలో అభివృద్ధి పడకేసింది.నిధులు లేక త్రాగునీటి, పారిశుధ్య పనులు కూడా చేయలేక,ప్రజలు అడిగే వాటికి సమాధానం చెప్పలేక సర్పంచ్ లు సతమతమౌవుతున్నారు.దారి మళ్లించిన కేంద్ర ఆర్థిక సంఘం నిధులను తిరిగి గ్రామ పంచాయితీలకు జమ చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి వినితిపత్రం సమర్పించిన మీదట, కేంద్ర ప్రభుత్వం దారి మళ్లించిన నిధులు గ్రామ పంచాయతీ ఖాతాల్లో జమ చేయాలని, అదేవిధంగా గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అకౌంట్ తెరిపించాలని, రాబోయే రోజుల్లో వచ్చే ఆర్థిక సంఘం నిధులు నేరుగా ఆ గ్రామ పంచాయతీ ఖాతాల్లో జమ చేస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పింది.అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఈనెలలో విడుదల అయిన 15 వ ఆర్థిక సంఘం నిధులను కూడా విద్యుత్ ఛార్జీలు పేరట రాష్ట్ర ప్రభుత్వం, పంచాయతీ ఖాతాలకు బదులు, రాష్ట్ర ప్రభుత్వ పి డి ఖాతాలకు మళ్లించమని ఉత్తర్వులు ఇచ్చింది .గ్రామ పంచాయితీల పేరట ప్రత్యేక ఖాతాలు తెరిచినందున ఈ దఫా అయిన ఆర్థిక సంఘం నిధులు వస్తాయనే ఉద్దేశంతో, తమ సొంత డబ్బులతో పనులు చేసిన సర్పంచ్ లు, ఈ నిధులు కూడా రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడం వలన దిక్కుతోచని పరస్థితుల్లో ఉన్నారు.ఒక వైపు కేంద్రం ఇచ్చిన నిధులు తీసుకొని,మరో వైపు సర్పంచ్ లకు ఉన్న విధులను వారినుండి లాగి గ్రామ సచివాలయాలకు, వాలంటీర్లు ఇచ్చి జగన్మోహన్ రెడ్డి సర్పంచ్ లకు నిధులు, విధులు లేకుండా చేశారు.గ్రామ స్వరాజ్యం కోసం కలలు కన్న గాంధీజీ వర్ధంతి రోజు ఆందోళన చేస్తున్న సర్పంచ్ ల న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి.ఈ కార్యక్రమములో జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు కందముడి శివకుమార్, సర్పంచ్ ల సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవిరెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి, సర్పంచ్ లు కవిత, పద్మయ్య ,మురళీకృష్ణ రెడ్డి,పావని,టి కే శ్రీనివాస్, వెంకటేశ్వర్లు నాయుడు, వెంకటేశ్వర్లు రాజు,గోపి రెడ్డి, వెంకట్, కలువకొలు మునేష్ తదితరులు పాల్గొన్నారు.




## బీసీ కాలనీ పాఠశాలలో బోరు ఏర్పాటు

**ఉదయగిరి/వింజమూరు, జనవరి 30 (శ్రీచక్ర) :**

వింజమూరు మండలంలోని ప్రధాన పట్టణ పంచాయతీ పరిధిలోని బీసీ కాలనీలో ఉన్న పాఠశాలలో బోరు ఏర్పాటు చేశారు ఎంపీపీ ఐ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సర్పంచి ఎన్ సుజనా, వివి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో బోరును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన మండల పరిషత్ సమావేశంలో ఎంపీపీ సూచించిన విధంగా రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు త్రాగునీటి సరఫరా లో అంతరాయం కలగకుండా ఉండే విధంగా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ బోరు ఏర్పాటు చేశారన్నారు. అంతేకాకుండా త్రాగు నీటికి విద్యార్థులు ఇబ్బంది పడకుండా ఉండాలని లక్ష్యంతో ముందుగానే బోరు ఏర్పాటు చేసి వేసవి బెడద లేకుండా చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కల్పన, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కే వరప్రసాద్, ఉపాధ్యాయులు శ్రీనివాసులు రెడ్డి, నాయకులు బి జయంత్ రెడ్డి, జూపల్లి రాజారావు, భోజనపు గోపి శేషయ్య, వార్డు సభ్యులు బాలయ్య, ఎన్ రాయుడు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# అధిష్టానం నిర్ణయమే శిరోధార్యం

- బాలినేని, బుర్రా అడుగుజాడల్లో నడుస్తాం
- వైసీపీ అభ్యర్థిని గెలిపిస్తాం
- గంగసాని హుస్సేన్ రెడ్డి

**పామూరు, జనవరి 30 (శ్రీచక్ర) :**

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కనిగిరి నియోజకవర్గమునకు ఏ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థిని ప్రకటించిన ఆ అభ్యర్థి విజయానికి కృషి చేస్తానని పామూరు మండల వైసీపీ కన్వీనర్ గంగసాని హుస్సేన్ రెడ్డి అన్నారు. కొన్ని పత్రికల్లో కట్టు కథలు అల్లుతూ ఇతర పార్టీలలోకి గంగసాని హుస్సేన్ రెడ్డి వెళ్తున్నట్లు అసత్య ప్రచారాలను ప్రచురిస్తున్న పత్రికల తీరును ఆయన ఖండించారు. జిల్లా బాధ్యతలు మోసే బాలినేని శ్రీనివాసులు రెడ్డి



ఆజ్ఞ ప్రకారం నడుచుకుంటామని వారు నిర్ణయించిన అభ్యర్థిని రాబోయే ఎన్నికల్లో గెలిపించి తీరుతామని అన్నారు.కనిగిరి వైసిపి అభ్యర్థిని గెలిపించడం, జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడం కోసం ఇప్పటినుంచి ఎన్నికల వరకు అవిశ్రాంత కృషి చేస్తామని ఆయన తెలిపారు.

## జర్నలిస్టులకు అండగా ఉంటా మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్

**గూడూరు రూరల్, జనవరి 30 (శ్రీ చక్ర) :**



సమాజభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులకు ఎప్పుడూ అండగా ఉంటానని జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చిన ముందుంటానని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పాత్రికేయులకు హామీ ఇచ్చారు. మంగళవారం గూడూరు లో ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వృత్తి నైపుణ్యాన్ని నమ్ముకొని సమాజాభివృద్ధికి దోహదపడుతున్న జర్నలిస్టులకు అండగా ఉంటానని జర్నలిస్టులకు ఎల్లవేళలా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన భరోసా కల్పించారు. ప్రజలకు ప్రభుత్వానికి జర్నలిస్టులు వారధులన్నారు. వాస్తవాలకు ప్రాధాన్యత ఇస్తూ విలువలకు పెద్ద పీట వేయాలన్నారు. పరిష్కారానికి నోచుకోని ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావాలన్నారు. గూడూరు అభివృద్ధికి పాటుపడాలని కోరారు. పార్టీలకతీతంగా పక్షపాతం లేకుండావార్తలు రాయడంలో సహకరించాలన్నారు. నిజాన్ని నిర్భయంగా రాయాలని తెలిపారు .జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అయిన వెంటనే పాత్రికేయులకు అండగా ఉంటామని ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి తనవంతు సహాయం అందజేస్తానని ఆయన తెలిపారు.ఆపదలో ఉన్న జర్నలిస్టులకు అండగా ఉంటానని జర్నలిస్టులకు ఆయన తెలియజేశారు.

## సీసీఆర్ ఆధ్వర్యంలో "అవినీతి రహిత భారత్" వ్యాస రచన పోటీల్లో విజేతలకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేత



**వరదయ్యపాలెం, జనవరి 30 (శ్రీచక్ర) :**

"అవినీతి రహిత భారతదేశం" అను అంశంపై జనవరి 04 వ తేదీన నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతి,ప్రదానం చేశారు.బాలురు విభాగంలో అస్లాం,కృష్ణ చేతన్,ఢిల్లిబాబు ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులు పొందగా,బాలికల విభాగంలో దేవకీ,రోజారమణి యోగేశ్వరి బహుమతులు పొందారు.వీరికి జ్ఞాపికలతో పాటు ప్రశంసాపత్రంను,పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలుపుతూ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు,ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పద్మావతి చేతుల మీదుగా కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్(సీసీఆర్)సంస్థ ఆధ్వర్యంలో,ఆ సంస్థ జాయింట్ సెక్రటరీ గుత్తి త్యాగరాజు ఆధ్వర్యంలో,ప్రతినిధి ఎలియేజర్ పల్లిపట్టు అందజేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పద్మావతి మాట్లాడుతూ విద్యార్థులు సీసీఆర్ సంస్థ చైతన్యం తో ముందుకు రావడం సుమారు 20 మంది విద్యార్థులు పాల్గొనడం శుభపరిణామం అన్నారు.అవినీతి రహిత భారతదేశము గురించి విద్యార్థులు వ్రాసిన విధానం చాలా బాగుందని కితాబు ఇచ్చారు.విద్యార్థులు వ్రాసిన వ్యాసాలను తాను చదివానని,వారి ఆలోచన విధానం చక్కగా ఉందని అన్నారు.ఎంతోమంది తెచ్చిన స్వంతంత్ర దేశంను,అవినీతి రహిత దేశంగా ఊహించుకుంటే అద్భుతంగా ఉందని,ఇది నిజం అయ్యేందుకు యువత,భావి భారత పౌరుల కృషి అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా దేశభక్తుల సేవలను గుర్తుకు తెచ్చారు.అవినీతి లేని కొన్ని దేశాలు అద్భుతమైన ప్రగతి సాధించడం చూస్తున్నామని, విశ్వగురువు గా భారత్ పేరు ప్రఖ్యాతులు వస్తున్న సమయంలో,అవినీతి రహిత భారతదేశం కూడా సాధ్యం అవుతుందన్న ఆశాభావం వ్యక్త పరచారు.విద్యార్థులు తమ హక్కులు,భాద్యతలు గురించి తెలుసుకుంటూ,చట్టల గురించి,సమ సమాజం పట్ల కూడా అవగాహన పెంచుకోవాలి అన్నారు.ప్రభుత్వం కేటాయించిన టోల్ ఫ్రీ నెంబర్లు 100,101,108,14400,14500,1902 తదితర నెంబర్ల గురించి అవగాహన పెంచుకోవాలి అని అన్నారు.ఈ అవకాశం కల్పించిన కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి మేడంకి,కళాశాల సిబ్బందికి, సహాయ సహకారాలు అందించిన వరదయ్యపాలెం యువకులు శివకుమార్,పామాంజి ఉదయ్ మార్,మరియు సీసీఆర్ లోకేష్,తదితరులకు కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ సంస్థ తరపున ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## బాబు షూరిటి - భవిష్యత్‌కి గ్యారెంటీ ఇంటింటికి ప్రచార కార్యక్రమం





**గూడూరు, జనవరి 30 (శ్రీచక్ర) :**

గూడూరు పట్టణం 1వ వార్డు నందున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహంకు పూల మాల వేసి నివాలర్పించి వార్డు నాయకులు కార్య కర్తలతో శాంతినగర్ నందు ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తున్న మాజీ శాసన సభ్యులు నియోజకవర్గ ఇంచార్జ్ పాశిం సునీల్ కుమార్ సతీమణి సంధ్యా రాణి ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి శీలం కిరణ్ కుమార్,నెలబల్లి భాస్కర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పులిమిశ్రీనివాసరావు, జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, స్థానికులు గోను శివకుమార్, కస్తూరి గురవయ్య, అడపాల శివ, మహిళలు లీలావతి,మట్టం శ్రావణి, భారతి,శైలజ, సుబమ్మ,విజయమ్మ, శ్రీదేవి,కల్పన, సుధ, లక్ష్మీ, రేవతి తదితరులు పాల్గొన్నారు.

## బియన్ కండ్రిగలో ఆదిమూలం దిష్టిబొమ్మను దగ్ధం చేసిన వైసీపీ నాయకులు

- దళిత ద్రోహి అంటూ ప్లకార్డులతో నిరసన



**బియన్ కండ్రిగ, జనవరి 30 (శ్రీచక్ర) :**

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం బుచ్చినాయుడు కండ్రిగ మండలం బస్టాండ్ సమీపంలో మండలం లోని సీనియర్ నాయకులు కోనేటి ఆదిమూలం దిష్టి బొమ్మను దగ్ధం చేసారు. ఇటీవలే విజయవాడలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ను కోనేటి ఆదిమూలం, మరియు కోనేటి సుమన్ కలిశారు.ఈ కలయికను చూసి ఆగ్రహించిన బి యన్ కండ్రిగ మండల కార్యకర్తలు నాయకులు దళిత ద్రోహి,ఆదిమూలం అంటూ ప్లకార్డులతో నిరసన తెలియజేశారు. తెలుగుదేశం లో సత్సంబంధాలు కలుపుకుని వై యస్ ఆర్ కాంగ్రెస్ లో బూటకపు రాజకీయాలు చేస్తూ చివరికి బండారం బయట పడటంతో జంప్ అయిన ఆదిమూలంని నియోజకవర్గ స్థాయిలో ప్రజలు ఎవరు నమ్మరు అని చెప్పారు. తేదేపా లో దళితులు కి ఎంత ప్రాధాన్యత ఇస్తారో మరి కొన్ని రోజుల్లో ప్రజలకు తెలుస్తుంది అని, ఎవరెన్ని కుట్రలు చేసినా రాబోయే ఎన్నికల్లో సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త ను లక్ష ఓట్ల మెజారిటీ తో గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు, ఉగ్గుమూడి గురునాధం, కంచనపుత్తూరు గురవయ్య,ప్రసాద్ పాల్, రవీంద్ర రెడ్డి,సాయి నాయుడు,కొండా గిరి ,జయచంద్ర నాయుడు తలారి వెట్టు సర్పంచ్ ప్రసాద్ కుప్పయ్య,సోషల్ మీడియా టీమ్ హేమంత్,వెంకటేష్ కిరణ్ యాదవ్, రాజశేఖర్,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక హోదా సాధించడంలో రెండు పార్టీలు విఫలం: పీసీసీ సభ్యులు పిల్లి వెంకటేశ్వర రెడ్డి

**పామూరు, జనవరి 30 (శ్రీచక్ర) :**



ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని పీసీసీ సభ్యులు పిల్లి వెంకటేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్లో ప్రస్తుత పరిస్థితులు రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసునని, 2014 ఎన్నికల్లో ప్రత్యేక హోదా సాధిస్తామని తెలుగుదేశం అధి కారంలోకి వచ్చి చంద్రబాబు నా యుడు ముఖ్యమంత్రి హోదా పొందారని కానీ రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించలేకపోయారని, అప్పటి ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల్లో 25 ఎంపీలను ఇవ్వండి కేంద్రం మెడలు వంచి రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధిస్తానని ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకొని తనకు మాత్రం ముఖ్య మంత్రి హోదా తెచ్చుకున్నారని, ప్రత్యేక హోదా వచ్చి ఉంటే రాష్ట్ర అభివృద్ధి మరోలా ఉండేదన్నారు. ప్రత్యేక హోదా సాధించడంలో టిడిపి, వైసీపీలు విఫలమయ్యాయని వెంకటేశ్వర రెడ్డి విమర్శించారు. గత పది సంవత్స రాలుగా టీడీపీ, వైసీపీలు బిజెపితో దోస్తీ చేసి రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టి వ్యక్తిగత స్వలాభం చూసుకొని ఆ రెండు పార్టీలు బానిసలుగా మారా యని, బిజెపి వద్దని ఆంధ్ర ప్రజలు తిరస్కరిస్తే వీళ్లు మాత్రం బిజెపితో దోస్తీ చేయడం సిగ్గుచేటన్నారు. బిజెపికి పూర్తిగా ఈ రెండు పార్టీలు అమ్ముడు పోయాయని, ఆంధ్ర ప్రజలు బిజెపి అంటే బాబు, జగన్, పవన్ అనుకుం టున్నారని ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, కాంగ్రెస్ పార్టీ గెలిస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా తప్పకుండా వస్తుందని రాహుల్ గాంధీ ఇప్పటికే హామీ ఇచ్చారని కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సంతకం ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా కల్పించడమేనని పీసీసీ సభ్యులు పిల్లి వెంకటేశ్వర రెడ్డి తెలియజేశారు. ప్రత్యేక హోదా వస్తే ఆంధ్ర రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయని, పెట్టుబడులు వస్తే పరిశ్రమలు వస్తా యని, పరిశ్రమలు వస్తే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని, అందుకే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆంధ్ర ప్రజలు గెలిపించి రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెచ్చుకొని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించుకుంటామని వెంకటేశ్వర రెడ్డి రాష్ట్ర ప్రజలపై విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఏఎంసీ వైస్ చైర్మన్ బుజ్జి భాయ్‌ను, ఉప సర్పంచ్ యాదాలను మర్యాదపూర్వకంగా కలిసిన దద్దాల



**పామూరు, జనవరి 30 (శ్రీచక్ర) :**

కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జిగా నియమితులైన హనుమంతునిపాడు జడ్పిటిసి దద్దాల నారాయణ యాదవ్, పలువురు వైసీపీ నేతలతో కలిసి కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ చాంద్ బాషా బుజ్జి బాయ్ ను, పామూరు ఉపసర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్ లను పామూరులోని తమ తమ స్వగృహాల్లో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా బుజ్జి భాయ్, సాయికిరణ్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నూతనంగా ఇన్చార్జిగా నియమించిన దద్దాల నారాయణ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని అన్నారు. పార్టీ అధిష్టాన నిర్ణయమే పార్టీ శ్రేణులకు శిరోధార్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ వై ఎం ప్రసాద్ రెడ్డి, పామూరు ఉపసర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్, కల్లూరి రామిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు షేక్ నాయబ్ రసూల్, గాజులపల్లి వెంకటేశ్వర రెడ్డి, చల్లా సుబ్బారావు, యాట రాఘవేంద్ర, ముడియాల అనంతరెడ్డి, అంబటి కొండారెడ్డి, కోటపాటి రవికుమార్ రెడ్డి, అడ్వకేట్ షేక్ ఫయాజ్, మందిరెడ్డి రామసుబ్బారెడ్డి, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## ఆదిమూలంకి వైసీపీ సీనియర్ నేత నేత సవాల్ !

- టీడీపీలో టికెట్ ఆశించి నారా లోకేష్ ని కలిసిన కోనేటి ఆదిమూలం కోనేటి సుమన్
- ఆదిమూలంకిటీడీపి లో టికెట్ ఇస్తే, వైసీపీ పార్టీ మా అభ్యర్థి కి లక్ష మెజార్టీ గ్యారంటీ



**బియన్ కండ్రిగ, జనవరి 30 (శ్రీచక్ర) :**

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం ఇటీవలే నారా లోకేష్ ని కలిసాడు.ఈ విషయంపై బి యన్ కండ్రిగ వై యస్ ఆర్ సీపీ సీనియర్ నాయకులు కంచన పుత్తూరు గురవయ్య మాట్లాడుతూ కోనేటి ఆదిమూలం కి తెలుగుదేశం పార్టీ లో టికెట్ ఇచ్చి సత్యవేడు లో పోటీ చేస్తే మా వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ లక్ష మెజారిటీ ఓట్లతో గెలుస్తుందని. ఆదిమూలం మా పార్టీ నుంచి టీడీపీలోకి వెళ్లిపోవడం మా పార్టీ కి జగన్ అన్న అభిమానులకు సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే లు టిక్కెట్లు కోసం వస్తుంటారు పోతుంటారు, కానీ మాలాంటి కార్యకర్తలు నాయకులు పదవులు కోసం కాకుండా జగన్ అన్నని ముఖ్యమంత్రి చేసే వరకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు

# అక్రమ మైనింగ్‌ను అడ్డుకున్న గ్రామస్థులు





- మామూళ్ల మత్తులో మైనింగ్ అధికారులు ఆరోపిస్తున్న గ్రామస్థులు

**గూడూరు రూరల్, జనవరి 30 (శ్రీచక్ర) :**

గూడూరు రూరల్ మండల పరిధిలోని మేకనూరు గ్రామంలోని సర్వే నెంబర్ 1 లో మేత పోరంబోకు భూములో అక్రమంగా చేస్తున్న మైనింగ్ ను గ్రామస్తులు అడ్డుకున్నారు. గ్రామస్తుల ఫిర్యాదుతోరూరల్ పోలీసులు, మైనింగ్ అధికారులు రంగ ప్రవేశం చేశారు. గత కొన్ని నెలల క్రితం కూడా ఇదే భూమిలో మైనింగ్ చేస్తుండగా గ్రామస్తులు అడ్డుకొని హిటాచీను కూడా స్వాధీనం చేసుకున్నారు. అయితే అధికార పార్టీ నాయకుల అండ దండలతో మైనింగ్ దందా చేస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిం చారు. మంగళవారం మేత పోరంబోకు భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ మైనింగ్ చేస్తుండగా గ్రామ స్తుల అడ్డుకోవడంతో మైనింగ్ నిర్వా హకులకు గ్రామ స్తులకు మధ్య తీవ్రస్థాయిలో వాగ్వి వాదం జరిగింది. మైనింగ్ అనుమతులు ఉన్నాయని నిర్వాహకులు గ్రామస్తు లను వారించగా జోక్యం చేసుకున్న మైనింగ్ అధికారులు సరైన ధ్రువీకరణ పత్రాలు చూపించిన తర్వాతనే మైనింగ్ చేసుకోవాలని తెలిపారు. అప్పటివరకు ఎలాంటి తవ్వకాలు జరిగినా కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. గ్రామస్తులు మాట్లాడుతూ పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించు కోవడంలేదని ఆరోపించారు. అధికారులు మామూళ్ల మత్తులో అక్రమ మైనింగ్ ను అడ్డుకోకుండా మైనింగ్ నిర్వాహకులకు చేతులు కలుపుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

## విద్యార్థులకు స్కాలర్షిప్ప్ అందవేత



**తిరుపతి, జనవరి 30 (శ్రీచక్ర) :**

మలబార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కాలర్షిప్ప్ దేశంలో అతిపెద్ద బంగారు వ్యాపార సంస్థలలో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కాలర్షిప్స్ అందజేశారు. స్థానిక బాలాజీ కాలనీలో ఉన్న మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షో రూమ్లో మంగళవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మలబార్ గోల్డ్ సమస్త విద్యార్థులకు క్రమం తప్పకుండా స్కాలర్షిప్స్ ఇవ్వడం అభినందనీయం అన్నారు స్కాలర్షిప్స్ తో పాటు ఉచిత వైద్య శిబిరాలు అన్నదాన కార్యక్రమాలు ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మలబార్ గోల్డ్ నిర్వాహకులను ఆమె అభినందించారు. సుమారు 107 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి ఎనిమిది వేల నుంచి పదివేల రూపాయలు చొప్పున 972000 రూపాయలు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తిరుపతి జోనల్ హెడ్ నిఖిల్ చంద్రన్ స్టోర్ హెడ్ రాజేష్ సిబ్బంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యువతకు టిడిపి తోనే భవిష్యత్తు సాధ్యం



- మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్
- గోవిందు వాసు ఆధ్వర్యంలో చేరిన యువత

**గూడూరు, జనవరి 30 (శ్రీచక్ర) :**

రాష్ట్రంలోని యువతకు తెలుగుదేశం పార్టీతోనే భవిష్యత్తు ఉంటుందని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో గూడూరు పట్టణం అరుంధతీయ పాలెం గోవిందు వాసు శర్మ ఆధ్వర్యంలో సునీల్ కుమార్ సమక్షంలో 500 మందికి పైగా యువత టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ వారందరికి పార్టీ కండువా కప్పిసాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీతో యువత భవిష్యత్తు ముడిపడి ఉందని, ఐటీ సెక్టార్‌తో పాటు వేల కంపెనీలు రాష్ట్రానికి తెచ్చి లక్షల ఉద్యోగాలు రూపకల్పన చేసి యువకుల జీవితాల్లో చంద్రబాబు నాయుడు వెలుగులు నింపారని గుర్తు చేశారు. జగన్ అధికారంలోకి వచ్చినప్పటికీ ఉన్నత చదువులు చదివిన యువత జీవితాలను సర్వనాశనం చేశారని ధ్వజమెత్తారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ఇస్తానని మోసం చేశారని, ప్రైవేటు, ప్రభుత్వ సెక్టార్లలో ఎలాంటి ఉద్యోగాలు ఇవ్వకుండా యువత జీవితాలను అంధకారం చేశారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసి రాష్ట్రంలో సంక్షేమం, సంపూర్ణ అభివృద్ధితో రాష్ట్రాన్ని తీర్చిదిద్దుకున్నామని పేర్కొన్నారు.అబద్దపు మాటలతో ప్రభుత్వం యువత ను మోసం చేసి నాశనం చేసిందన్నారు.జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని బూటకపు మాటలు చెప్పి మోసం చేయడంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి దిట్ట అని ఆయన అన్నారు.లోకేష్ బాబు యువగలం పాదయాత్రతో యువతను ఒక తాటి పైకి తెచ్చాడు అని ఆయన అన్నారు.ఈ రోజు వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లే విధముగా యువతను ప్రోత్సహిస్తున్నారు. .అదే స్ఫూర్తి తో యువత పార్టీ లో చేరుతున్నారు అని ఆయన అన్నారు.అందరికి సముచిత స్థానం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో,సుబ్రహ్మణ్యం,శ్రీధర్ ,సాయి, పవన్, సింహాద్రి, శ్రీనాద్,వెంకటేష్,యశ్వంత్,ప్రవీణ్ కుమార్ ,కార్తీక్, ప్రవీణ్, మురళి, సందీప్, సతీష్, సుబ్బునరేంద్ర, ఇమ్మయునేయులు తదితరులను కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి శీలం కిరణ్ కుమార్,నెలబల్లి భాస్కర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పులిమిశ్రీనివాసరావు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరుస సినిమాలతో బిజీగా అనుపమ



కేరళ కుట్టి అనుపమ పరమేశ్వరన్?కు తెలుగులో ఉన్న ఫాలోయింగ్ గురించి చెప్పక్కర్లేదు. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉంటుంది. త్వరలోనే టిల్లు స్క్వేర్ సినిమాతో రాబోతుంది ఈ బ్యూటీ. తెలుగు, తమిళ్ సినిమాలతో ఫుల్ బిజీగా ఉంటుంది అనుపమ. ఉంగరాల కురులతో.. కలువ కళ్లతో యూత్‌ను కట్టిపడేస్తుంది. అటు సినిమాలు చేస్తూనే.. ఇటు సోషల్ మీడియాలో యాక్టివ్?గా ఉంటూ ఎప్పటికప్పుడు లేటేస్ట్ ఫోటోస్ షేర్ చేస్తుంది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన నెట్టింట తెగ వైరలవుతున్నాయి. అటు సినిమాలు చేస్తూనే.. ఇటు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ ఎప్పటికప్పుడు లేటేస్ట్ ఫోటోస్ షేర్ చేస్తుంది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన నెట్టింట తెగ వైరలవుతున్నాయి. పట్టు చీరలో.. జడలో మల్లెపూలు.. మెడలో తాళి చూపిస్తూ కొన్ని ఫోటోస్ షేర్ చేసింది ఈ కేరళ కుట్టి. దీంతో అనుపమ ఫోటోస్ పై ఫన్నీగా కామెంట్స్ చేస్తున్నారు ఫ్యాన్స్.

# దేవర విడుదలలో మళ్లీ అనుమానాలు

**పలు చిత్రాల విషయంలో ఇవే సందేహాలు**



ఈ మధ్యకాలంలో తెలుగు సినీ పరిశ్రమలో సినిమాల రిలీజ్ డేట్స్‌పై పెద్ద చర్చలే జరుగుతున్నాయి. సినిమాల మధ్య ఎక్కువగా క్లాష్ రాకూడదని, అన్ని సినిమాలకు సమానంగా లాభాలు వచ్చేలా చూడాలని నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు చర్చించుకొని మూవీస్ రిలీజ్ డేట్స్‌ను అనౌన్స్ చేస్తూ ఎవరికీ నష్టం జరగకుండా చూస్తున్నారు. సంక్రాంతి సినిమా విడుదలల సమయంలో కూడా అదే జరిగింది. అప్పుడు చాలా చిత్రాలు సంక్రాంతికే విడుదల అవ్వాలని నిర్ణయించుకోగా.. దిల్ రాజు సమక్షంలో మీటింగ్ పెట్టి 'ఈగల్' వెనక్కి తప్పుకుంటున్నట్టు తెలిపారు. కొరటాల శివ, ఎన్‌టీఆర్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'దేవర' భారీ స్థాయిలో చిత్రీకరణ జరుపుకుంటోంది. అందుకే ఏ పోటీ లేకుండా ఈ మూవీని ఏప్రిల్ 5న విడుదల చేయాలని మేకర్స్ నిర్ణయించుకున్నారు. ఈ మూవీని సోలో రిలీజ్ చేయడానికి సూర్య హీరోగా నటిస్తున్న 'కంగువ'ను సైతం వెనక్కి తప్పించారు. కానీ ఇంతలోనే ఫ్యాన్స్‌కు ఊహించని ట్విస్ట్ ఇచ్చారు 'దేవర' మేకర్స్. ఈ సినిమా పోస్ట్‌పోన్ అయ్యే ఛాన్సులు ఉన్నాయని టాలీవుడ్‌లో వార్తలు వైరల్ అవుతున్నాయి. ఇక తాజాగా ఇదే విషయంపై దిల్ రాజు క్లారిటీ ఇచ్చారు. అంతే కాకుండా తను నిర్మిస్తున్న 'ఫ్యామిలీ స్టార్' రిలీజ్ డేట్ గురించి కీలక అప్డేట్‌ను అందించారు. అయితే 'దేవర' పోస్ట్‌పోన్ అయినట్టేనా అని అడగగా.. ఒకవేళ పోస్ట్‌పోన్ అయితే మేము వస్తామని చెప్తున్నామంటూ 'ఫ్యామిలీ స్టార్' గురించి స్పష్టం చేశారు. ప్రస్తుతం దిల్ రాజు నిర్మిస్తున్న పలు చిత్రాల్లో విజయ్ దేవరకొండ, పరశురామ్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'ఫ్యామిలీ స్టార్' కూడా ఒకటి. ఈ మూవీ సంక్రాంతికే విడుదల కావాల్సి ఉన్నా.. పోటీ ఎక్కువగా ఉండడంతో సమ్మర్‌కు పోస్ట్‌పోన్ అయ్యింది. ఈగల్' సోలో రిలీజ్ అవుతుందని అప్పట్లో ఆ మూవీ నిర్మాతలకు మాటిచ్చారు దిల్ రాజు. కానీ ఇప్పుడు దానికి పోటీగా 'ఊరి పేరు భైరవకోన' వస్తున్నట్టు ప్రకటించింది. అదే విషయంపై మాట్లాడుతూ.. 'ఊరి పేరు భైరవకోన' పోస్ట్‌పోన్ చేయడానికి నిర్మాతలు ఒప్పుకున్నారని దిల్ రాజు ప్రకటించారు. ఫిబ్రవరి 9న నాలుగు సినిమాలు ఉన్నాయి. 16న ఫ్రీగా ఉంది అని రాజేశ్, అనిల్‌కు నేనే చెప్పాను. మాట్లాడగానే వాళ్లు ఒప్పుకొని 16న వస్తున్నారు. ఒక వారం లేట్‌గా వాళ్లు వస్తున్నారు. ఎలాగో వాళ్ల పాట పెద్ద హిట్ అయ్యింది. సినిమా కూడా హిట్ కావాలని అందరం కోరుకుంటున్నాం. దాదాపు వాళ్లకు సోలో రిలీజ్‌లాగానే ఉంది. ఏదైనా చిన్న సినిమాలు వస్తాయేమో కానీ ఎక్కువశాతం వాళ్లది సోలో రిలీజ్ ఉంటుంది' అంటూ 'ఊరి పేరు భైరవకోన' పోస్ట్‌పోన్‌పై దిల్ రాజు క్లారిటీ ఇచ్చారు. 'ఈగల్' ఫిబ్రవరీ 9న, 'ఊరి పేరు భైరవకోన' ఫిబ్రవరీ 16న ప్రేక్షకుల ముందుకు రానున్నాయి.




# బూట్ కట్ బాలరాజుగా సోహైల్

బిగ్ బాస్ రియాలిటీ షోతో గుర్తింపు తెచ్చుకున్న సయ్యద్ సోహైల్, 'బూట్ కట్ బాలరాజు' అనే సినిమాతో ఆడియెన్స్ ముందుకు రాబోతున్నారు. కోనేటి శ్రీను దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా ఫిబ్రవరి 2న ఈ సినిమా విడుదలకు రెడీ అవుతోంది. ఇప్పటికే ఈ మూవీ ప్రమోషన్ కార్యక్రమాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఈ చిత్రం నుంచి విడుదలైన పోస్టర్లు, టీజర్, ప్రమోషనల్ వీడియోలు ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటున్నాయి. సినిమాపై భారీగా అంచనాలు పెంచాయి. తాజాగా 'బూట్ కట్ బాలరాజు' ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ వేడుకలో కామెడీ బ్రహ్మ బ్రహ్మానందం, మంచు మనోజ్, సందీప్ కిషన్, సాయి రాజేష్, లక్ష్మీ భూపాల్ సహా పలువరు సినీ సెలబ్రిటీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన సోహైల్ తన సినిమా గురించి కీలక విషయాలు వెల్లడించాడు. అందరూ తమ సినిమా చూడాలంటూ ఎమోషనల్ అయ్యాడు. ఈ సినిమా కోసం ఎంతో కష్టపడినట్లు చెప్పాడు. 'మా నాన్న రిటైర్మెంట్ డబ్బులు, నేను సంపాదించిన డబ్బులు, ఇల్లు కొనేందుకు దాచుకున్న డబ్బులు ఈ సినిమా కోసం పెట్టాను. ఈ సినిమా కోసం మా సర్వస్వం ధారపోశాం. సినిమా కోసం అందరిలాగే కష్టపడ్డాం. కొన్ని సార్లు ఏడ్చాం కూడా. నన్ను నేను నిరూపించుకోవాలి అనే కసి ఏర్పడింది' అని సోహైల్ అన్నారు. ఇక తన సినిమా గురించి పెద్ద ఎత్తున ప్రమోషన్ చేయడానికి డబ్బులు లేవని చెప్పిన సోహైల్, ప్రతి ఒక్కరు థియేటర్ కు వెళ్లి చూడాలని కోరారు. స్టేజి మీద మోకాళ్ల మీద కూర్చొని అందరికీ విజ్ఞప్తి చేశారు. 'నా సినిమాను థియేటర్ కు వెళ్లి చూడండి. సినిమా గురించి ఇంత కంటే ఎక్కువ పబ్లిసిటీ చేసుకునేందుకు డబ్బులు లేవు. ఫిబ్రవరి 2న 'బూట్ కట్ బాలరాజు' సినిమా థియేటర్లలోకి వస్తుంది. మీరంతా చూసి ఆశీర్వదించండి' అంటూ కంటతడి పెట్టుకున్నారు సోహైల్. 'బూట్ కట్ బాలరాజు' సినిమాలో సోహైల్ సరసన మేఘ లేఖ హీరోయిన్ గా నటించింది. ఎండీ పాషా ఈ సినిమాను నిర్మించారు. ఈ చిత్రంలో సీనియర్ నటి ఇంద్రజ, సునీల్, సిరి హన్మంతు, జబర్దస్త్ రోహిణి, ముక్కు అవినాష్, సద్దాం కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**